


APTEL/26/A4813

# శ్రీ వార్త

జాతీయ తెలుగు దినపత్రిక

కొత్త ఆలోచన.. కొత్త వార్త






సంపుటి : 01 సంచిక :89 ఎడిటర్.: కూరేటి సతీష్ పేజిలు : 08, వెల రూ. 2రూ/ మంగళవారం - 06 - అక్టోబర్ - 2026

Published From : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad





### భారత్-అమెరికా వాణిజ్య చర్చలపై నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు

- భారత్-అమెరికా వాణిజ్య చర్చల్లో స్థిరత్వం ఏర్పడిందన్న నిర్మలా సీతారామన్
- ప్రస్తుతం వాణిజ్యం భారత్‌కే అనుకూలంగా ఉందని వెల్లడి
- వాణిజ్య లోటును తగ్గించుకోవాలని అమెరికా భావిస్తోందని వ్యాఖ్య
- ఈయూ ఒప్పందాన్ని విజయవంతమైన ఉదాహరణగా చూపిన ఆర్థిక మంత్రి

# గత ప్రభుత్వ విధ్వంసానికి పల్లెలు కన్నీళ్లు పెట్టుకున్నాయి

## గోదావరి-కావేరి అనుసంధానమైతే రాయలసీమకు నీటి సమస్య ఉండదు

- గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరాన్ని పూర్తిచేస్తాం...ప్రధాని మోదీతో ఆ ప్రాజెక్టును ప్రారంభిస్తాం
- అంతిమ లబ్ధిదారుడు ఎవరో తెలిసిపోయింది
- కేంద్రం సహకారంతో మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి





ప్రొద్దుటూరు: గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేసి జలహారతి ఇచ్చే బాధ్యత తమదని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరాన్ని పూర్తిచేస్తామని.. ప్రధాని మోదీతో ఆ ప్రాజెక్టును మిగతా 2 లో

### మహిళలపై నేరాలను అరికట్టండి.. దుండగులకు వణుకు పుట్టాలి




- సామాజిక వ్యతిరేక శక్తుల్లో భయం సృష్టించాలని ఢిల్లీ పోలీసులకు సుప్రీంకోర్టు సూచన
- ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో అత్యాచార ఘటనలపై సుమోటోగా విచారణ చేపట్టిన ధర్మాసనం
- నేరం జరిగాక చర్యల కన్నా నివారణే ముఖ్యమని స్పష్టం చేసిన కోర్టు
- బీట్ పెట్రోలింగ్, నిఘా పెంచాలని, చీకటి ప్రదేశాలపై దృష్టి పెట్టాలని ఆదేశం
- చట్టవిరుద్ధ తినుబండారాల కేంద్రాల వద్ద పోకిరీల ఆగడాలను అరికట్టాలని సూచన




### భూమిపై భారీ ఉల్కాపాతం.. వయసు లెక్కింపులో 10 కోట్ల సంవత్సరాలు తక్కువగా నిర్ధారణ

- ఓక్లహోమాలోని ఏమ్స్ ఉల్కాపాతం క్రేటర్ వయసుపై కొత్త పరిశోధన
- గత అంచనా కంటే 10 కోట్ల సంవత్సరాలు తక్కువ వయసు అని నిర్ధారణ
- గతంలో 46.7 కోట్లు ఏళ్లు కాగా, ఇప్పుడు 37 కోట్ల ఏళ్ల క్రితం ఏర్పడినట్లు గుర్తింపు
- జిర్కాన్ డేటింగ్ పద్ధతి ద్వారా శాస్త్రవేత్తల తాజా అంచనా
- భారీ జీవరాశుల వినాశనం జరిగిన కాలానికి దగ్గరగా ఈ సంఘటన



## వివేకా హత్య, లిక్కర్ స్కామ్‌పై సమాధానం చెప్పే ధైర్యం ఉందా?: చంద్రబాబు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, ముఖ్యంగా రాయలసీమ దశ, దిశ మార్చడమే లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. ప్రొద్దుటూరులో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర గ్రామీణాభివృద్ధికి ఇక్కడి నుంచే పొద్దుపొడుపు అవుతుందని అన్నారు. ఈ సభ వేదికగా రూ.30,156 కోట్ల భారీ బడ్జెట్‌తో ప్రతిష్ఠాత్మక మిగతా 2 లో

- ప్రొద్దుటూరులో రూ.30,156 కోట్లతో 'అమరజీవి జలధార' పథకం
- ప్రారంభించిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- 90 లక్షల కుటుంబాలకు కుళాయిల ద్వారా సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యం
- రాయలసీమను హార్టికల్చర్, ఏరోస్పేస్, గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారుస్తామని హామీ

## కార్మికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి

### బలహీన శిలల జోన్‌ను దాటిన సొరంగ తవ్వకాలు

- ఎస్ఎల్‌బీసీలో క్లిష్ట దశను అధిగమించాం
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడి
- గత ఐదారు నెలల్లో 700 మీటర్ల మేర పురోగతి సాధించామన్న ప్రాజెక్టు బృందం
- ఉమ్మడి నల్లగొండ జిల్లా కీలక నీటిపారుదల ప్రాజెక్టులపై సమీక్ష




హైదరాబాద్: శ్రీశైలం ఎడమగట్టు కాల్వ (ఎస్ఎల్‌బీసీ) సొరంగం పనుల్లో అత్యంత క్లిష్టమైన భూగర్భ పరిస్థితులను అధిగమించి కీలక ముందడుగు వేశామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. మిగతా 2 లో

## రామప్ప సమీపంలో ఓపెన్‌కాస్ట్.. ఆపకుంటే ఉద్యమమే

### కేటీఆర్ ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ

- ఆలయం పరిసరాల్లో బొగ్గుగని ప్రతిపాదన వెంటనే వెనక్కు తీసుకోవాలి
- ఒకవేళ ప్రభుత్వం ఈ మాటలు పట్టించుకోకుండా ఆలయానికి హాని చేసే ప్రయత్నాలు చేస్తే పెద్దఎత్తున ఉద్యమం చేపడతాం
- ములుగు జిల్లా, వెంకటాపూర్ గ్రామ పరిధిలో ఓపెన్ కాస్ట్‌ఏర్పాటు చేయడానికి సింగరేణి సంస్థ ప్రణాళికలు సిద్ధం చేసింది



ములుగు: ప్రఖ్యాత దేవాలయం రామప్పకు సమీపంలో ఓపెన్ కాస్ట్ గని మిగతా 2 లో




### సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ కవిత ఆందోళన

మరిన్ని డిమాండ్లు..

- జూనియర్ అసిస్టెంట్ ఖాళీలను భర్తీ చేయాలి
- విజిలెన్స్ పేరుతో ఆపిన డిపెండెంట్లకు ఉద్యోగాలు ఇవ్వాలి
- ప్రతి కార్మికుడికి సొంత ఇంటి పథకం కోసం 2 గుంటల భూమి ఇవ్వాలి
- సింగరేణికి కొత్త బొగ్గు బ్లాకులు కేటాయించాలి

# రాయలసీమ పౌరుషమంటే గొడ్డలి పోట్లు కాదు.. అభివృద్ధి

## ప్రొద్దుటూరులో రూ.30,156 కోట్లతో అమరజీవి జలధార పథకానికి శ్రీకారం

- గొడవలు, కొట్లాటలు, గొడ్డలి పోట్లు కాకుండా అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్దాం"
- గత ప్రభుత్వం జలజీవన్ మిషన్ నిధులను నిర్వీర్యం చేసిందని తీవ్ర విమర్శ
- పులివెందుల, అరకులోనూ వివక్ష లేకుండా అభివృద్ధి పనులు చేస్తున్నామని వెల్లడి
- ఇది కక్షసాధింపుల ప్రభుత్వం కాదు, ప్రజాభివృద్ధి ప్రభుత్వమని స్పష్టీకరణ
- 'హర్ ఘర్ జల్ - జలజీవన్ మిషన్'కు 2019-24 మధ్య అధికారంలో ఉన్న ప్రభుత్వం తూట్లు పొడిచింది



అమరావతి: "యుద్ధం వచ్చినప్పుడు, హద్దులు దాటినప్పుడు నా గొంతు ఎలా ఉంటుందో మీకు తెలుసు. కానీ ఇది శాంతి సమయం. ప్రజలకు అభివృద్ధి చేయాల్సిన సమయం. అందుకే రాయలసీమ పౌరుషానికి తగిన స్పీచ్ మాట్లాడట్లేదు. రాయలసీమ అభివృద్ధికి అవసరమైన విధంగా మాట్లాడుతున్నా. గొడవలు, కొట్లాటలు, గొడ్డలి పోట్లు కాకుండా అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్దాం" అంటూ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాయలసీమ పౌరుషాన్ని ప్రస్తావిస్తూ మిగతా 2 లో

### 2029 నాటికి 4-స్టార్.. ప్రభుత్వ స్కూళ్లపై మంత్రి లోకేశ్ సమీక్ష.. అధికారులకు కీలక ఆదేశాలు!




- ఏడాదిలోగా వన్-స్టార్ స్కూళ్లను టూ-స్టార్‌గా మార్చాలని ఆదేశం
- 2029 నాటికి రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో 4-స్టార్ సదుపాయాల కల్పన లక్ష్యం
- ఈ ఏడాది 5 లక్షల మంది విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని నిర్ణయం
- ఏజెన్సీ ప్రాంత పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచన

# రూఫ్‌టాప్ సోలార్‌పై అవగాహనకు ఏపీసీపీడీసీఎల్ సేవా సేతు అభియాన్ క్యాంపులు

6,7,8 తేదీల్లో నిర్వహణ, రూ.78 వేల వరకు సబ్సిడీ... సీఎండీ పి. పుల్లారెడ్డి



విజయవాడ శ్రీ వార్త న్యూస్: కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పీఎం సూర్య ఘర్ - ముఫ్త్ బిజ్లీ యోజనలో భాగంగా రూఫ్‌టాప్ సోలార్ పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏపీసీపీడీసీఎల్ పరిధిలో అక్టోబర్ 6, 7, 8 తేదీల్లో “సేవా సేతు అభియాన్” క్యాంపులు నిర్వహించనున్నట్లు ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి. పుల్లారెడ్డి తెలిపారు.కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు సబ్ డివిజన్, జిల్లా స్థాయిలో దేశవ్యాప్తంగా ఈ క్యాంపులు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. సీఎండీ పీ.పుల్లారెడ్డిమాట్లాడుతూ.ప్రతి ఇంటికి సౌర విద్యుత్ ను చేరువ చేయడం, రూఫ్‌టాప్ ప్లాంట్ల ఏర్పాటుపై అవగాహన కల్పించడమే




అభియాన్ ప్రధాన ఉద్దేశ్యమని చెప్పారు.సబ్సిడీ వివరాలు:ఈ పథకం కింద అర్హులైన గృహ వినియోగదారులకు కేంద్రం సబ్సిడీ ఇస్తోంది. 1 కిలోవాట్ కు రూ.30 వేలు, 2 కిలోవాట్లకు రూ.60 వేలు, 3 కిలోవాట్లు లేదా ఆపై సామర్థ్యానికి గరిష్ఠంగా రూ.78 వేల వరకు సబ్సిడీ లభిస్తుందని తెలిపారు.క్యాంపుల్లో బ్యాంకర్లు, సోలార్ విక్రేతలు, ఏపీసీపీడీసీఎల్ అధికారులు పాల్గొని అర్హతలు, దరఖాస్తు విధానం, సబ్సిడీ ప్రక్రియ, నెట్ మీటరింగ్ పై పూర్తి సమాచారం ఇస్తారన్నారు.ప్రతి ఇంటినీ విద్యుత్ ఉత్పత్తి కేంద్రంగా మార్చడమే లక్ష్యమని, విద్యుత్ బిల్లులు తగ్గించుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సందేహాలకు 1912 కాల్ సెంటర్ ను సంప్రదించాలని సూచించారు.

# కొమ్మారెడ్డి స్కూల్ లో ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



బంటుమిల్లి శ్రీవార్త న్యూస్ : కొమ్మారెడ్డి స్కూల్ లో ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమ్మారెడ్డి స్కూల్ నందు 10 సం” పైగా అనుభవం కలిగిన ఉత్తమ ఉపాధ్యాయులు సి.హెచ్. రేవతి పి. ప్రసన్నలక్ష్మి, జి. శ్రీనివాసరావు, యస్.భాను ప్రసాద్, శ్రీ ఎం.డి. సాఖీబ్ పాషా, యస్.యన్.శేఖర్ స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ స్కూల్ కరెస్పాండెంట్ కె. యస్.వి.జి. శోభ ప్రధానోపాధ్యాయులు ఎన్.శ్రీనివాసరావు శాలువ, మెమెంటో, నూతన వస్త్రాలతో సన్మానించారు.ఈసందర్భంగా స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ మాట్లాడుతూ తల్లితండ్రుల తర్వాత అంత గొప్ప స్థానం మన సంస్కృతిలో గురువుకు ఉన్నదని అటువంటి గురువులను ఈ రోజు సన్మానించుకోవడం చాలా ఆనందకరంగా ఉందన్నారు. ఒక దేశం అభివృద్ధి చెందాలన్న లేదా వెనుకబాటులో ఉండాలన్న ఆ దేశ విద్య మరియు ఆ విద్యను భోధించే ఉపాధ్యాయులే కారణమని పేర్కొన్నారు. భావిభారత పౌరులను తయారుచేసే నిత్యశ్రామికులు, నిరంతర జ్ఞానప్రదాతలు ఉపాధ్యాయులని, మనదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి కావలసిన అత్యుత్తమ విద్యను అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ముఖ్యమైనదని, ఒక విద్యార్థి వ్యక్తిత్వాన్ని సంపూర్ణంగా తీర్చిదిద్ది, సరియైన దారి చూపి, నిరంతరం నడిపించేది ఉపాధ్యాయులేనని తెలియజేశారు. సన్మానగ్రహీతల గురించి వివరించి, వారి కృషిని అభినందించారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ స్కూల్ కరెస్పాండెంట్ కె. యస్.వి.జి. శోభ, కొమ్మారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ కొమ్మారెడ్డి చైతన్య స్కూల్ హెచ్ఎం .ఎన్.శ్రీనివాసరావు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆప్షన్ పదవుల్లో నిబంధనలను సడలించి బీసీ సామాజిక వర్గాలకు నియమించాలి.

కూటమి ప్రభుత్వాన్ని కోరిన గడ్డం రాజు



మచిలీపట్నం శ్రీ వార్త న్యూస్; బీసీ నాయకులు జనసేన పార్టీ నగర అధ్యక్షుడుగడ్డం రాజు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బీసీల పట్ల చూపుతున్న ఆదరణ పట్ల గడ్డం రాజు కృతజ్ఞతలు తెలియజేశారుప్రభుత్వ పరంగా 34 శాతం రిజర్వేషన్ ఇస్తామనడం చాలా ఆనందదాయకమని బీసీ సామాజిక వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయని తెలిపారు.బీసీ సామాజిక వర్గాలకు స్థానిక సంస్థల కోఆప్షన్ పదవుల్లో నిబంధనలను సడలించి బీసీ సామాజిక వర్గాలను కో ఆప్షన్ పదవుల్లో ఎటువంటి నిబంధనలు లేకుండా డైరెక్ట్ గా నియమించాలనికోరారు తన ప్రతిపాదనను కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కోరారు. ఫ్యాక్స్ ద్వారాముఖ్యమంత్రి కార్యాలయానికి ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి వినతి పత్రం పంపుతానని గడ్డం రాజు పేర్కొన్నారు

# నిధులు మంజూరై 8 నెలలైనా ప్రారంభం కాని రోడ్డు పనులు

కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ఆర్టీఐ కార్యకర్తలు జంపాన శ్రీనివాస గౌడ్, బేతపూడి జోగేశ్వరరావు



కృష్ణాజిల్లా శ్రీ వార్త న్యూస్:నిధులు మంజూరై 8 నెలలు గడుస్తున్నా నిర్మాణం ప్రారంభం కాని ఉయ్యూరు - మర్రివాడ వయా గురజాడ జిల్లా పరిషత్ రహదారి పనులను వెంటనే ప్రారంభించాలని కోరుతూ ఆర్టీఐ కార్యకర్తలు జంపాన శ్రీనివాస గౌడ్, బేతపూడి జోగేశ్వరరావు కృష్ణా జిల్లా కలెక్టర్ కు పీజీ ఎల్ఆర్ యస్ ద్వారా ఫిర్యాదు చేశారు.వివరాల్లోకి వెళితే.. పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ప్రతిపాదనల మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ద్వారా ఉయ్యూరు, మర్రివాడ వయా గురజాడ జిల్లా పరిషత్ రహదారికి రూ.90 లక్షల రూపాయల నిధులు మంజూరు కాబడినప్పటికీ, పని ప్రారంభం కానందున 2.5 కిలో మీటర్ల పొడవు ఉన్న ఈ రహదారిపై ఆధారపడిన గురజాడ, మర్రివాడ, గోపువానిపాలెం, యలమర్రు తదితర గ్రామాల ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ జిల్లా పరిషత్ రహదారి నిర్మాణం ప్రారంభం కావడానికి కృష్ణా జిల్లా పంచాయతీరాజ్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# కృష్ణా జిల్లా పోలీస్ శాఖలోకి కొత్త సభ్యురాలు “రీటా” -

మాదకద్రవ్యాల గుర్తింపులో సేవలకు సిద్ధం



కృష్ణాజిల్లా శ్రీ వార్త న్యూస్:10 నెలల ప్రత్యేక శిక్షణ పూర్తి చేసుకున్న నూతన పోలీస్ డాగ్ “రీటా” కృష్ణ జిల్లా పోలీస్ శాఖలో విధులకు సిద్ధమైంది.కృష్ణాజిల్లాకు చెందిన ఫీమేల్ బెల్జియన్ మాలినోయిస్ జాతికి చెందిన రీటా, మంగళగిరి సీటీసీలో నార్కోటిక్ డిటెక్షన్ ట్రాకింగ్ విభాగంలో శిక్షణ పూర్తి చేసుకుని జిల్లాకు చేరుకున్న సందర్భంగా జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు, అభినందించారు. హ్యాండ్లర్ హెచ్ సి 1451 టి. భూషయ్యను సైతం అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నార్కోటిక్ పదార్థాలు, అనుమానాస్పద పదార్థాలను గుర్తించడం, వాటి ఆనవాళ్లను అనుసరించడంలో రీటా సేవలు కీలకంగా ఉంటాయన్నారు.మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టడంలో ప్రత్యేక శిక్షణ పొందిన డాగ్స్ పాత్ర కీలకమని, రీటా సేవలను జిల్లాలో సమర్థవంతంగా వినియోగిస్తామన్నారు.రీటా ఆరోగ్యం, ఆహారం, సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని హ్యాండ్లర్ కు సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వి.వి. నాయుడు, ఇతర పోలీస్ అధికారులు, ఈగల్ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతానికి గురై మరణించిన దళిత బాలుడి కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం మంజూరు



పమిడిముక్కల శ్రీ వార్త న్యూస్:కృష్ణాజిల్లా పమిడిముక్కల మండలం గురజాడ గ్రామానికి చెందిన విద్యుత్ ఘాతానికి గురై మరణించిన దళిత బాలుడు కాంద్రు హర్షవర్ధన్ తండ్రి అభిషలేమ్ కు రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని ఏపీసీపీడీసీఎల్ అధికారులు మంజూరు చేశారు.గురజాడకు చెందిన దళిత బాలుడు కాంద్రు హర్షవర్ధన్ (12 సం.లు) ది.18.08.2025న ఆటలాడుకుంటూ షామియానా స్తంభం పట్టుకుని విద్యుత్ ఘాతానికి గురై మరణించడం జరిగింది. కాంద్రు హర్షవర్ధన్ మరణించి 14 నెలలు కావస్తున్నా పమిడిముక్కల పోలీసులు పోస్టుమార్టం రిపోర్టు ఆలస్యంగా ఇవ్వడంతో ఆర్థిక సహాయం మంజూరులో ఆలస్యం జరిగింది.ఆర్టీఐ కార్యకర్తలు జంపాన శ్రీనివాస గౌడ్, బేతపూడి జోగేశ్వరరావులు అనేకసార్లు కృష్ణాజిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీకి, జాయింట్ కలెక్టర్.ఎం. నవీన్ కి పీజీ ఆర్ ఎస్ లో అనేకసార్లు వినతి పత్రాలు సమర్పించగా ఈ ఆర్థిక సహాయం మంజూరు అయినది.విద్యుత్ ఘాతాలకు గురై మరణించిన ఎలాంటి సందర్భములోనైనా బాధిత కుటుంబాల వారసులకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేయాలని జస్టిస్ పి. లక్ష్మణ రెడ్డి ఆదేశాల మేరకు, ఏపీ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్ విద్యుత్ పంపిణీ సంస్థలకు జారీ చేసిన మార్గదర్శకాల మేరకు ఈ పరిహారాన్ని విద్యుత్ శాఖ అధికారులు మంజూరు చేస్తున్నారు.కాంద్రు హర్షవర్ధన్ తండ్రి కాంద్రు అభిషలేమ్ కు కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ పీజీ ఆర్ ఎస్ హాల్ లో ఆర్థిక సహాయం మంజూరు ఉత్తర్వులను అందజేశారు.

# చిన్నఆవుటపల్లిలో ఇంటింటికీ బిన్ బ్యాగుల పంపిణీ - చెత్త వేరు చేయడంపై అవగాహన




కృష్ణాజిల్లా శ్రీ వార్త న్యూస్:స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యంగా చిన్నఆవుటపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఇంటింటికీ బిన్ బ్యాగుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాలపై గ్రామస్తులకు విస్తృత అవగాహన కల్పించారు.వివరాల్లోకి వెళితే.గ్రామ పంచాయతీ కార్యదర్శి మరియు సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. పంచాయతీ పారిశుధ్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి రెండు రకాల బిన్ బ్యాగులను అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులకు పంచాయతీ సిబ్బంది తడి చెత్త - పొడి చెత్త వేరు చేయడం ఆవశ్యకతను వివరించారు.తడి




చెత్త:లి కూరగాయల తొక్కలు, పండ్ల తొక్కలు, మిగిలిన అన్నం, ఆకుకూరలు వంటివి తడి చెత్తలో వేయాలని, దీని ద్వారా సేంద్రీయ ఎరువు తయారు చేయవచ్చని తెలిపారు.పొడి చెత్త: ప్లాస్టిక్ కవర్లు, కాగితాలు, సీసాలు, గాజు ముక్కలు వంటివి పొడి చెత్తలో వేయాలని, వీటిని రీసైక్లింగ్ ద్వారా తిరిగి ఉపయోగించవచ్చని వివరించారు.చెత్తను రోడ్లపై వేయకుండా, పంచాయతీ చెత్త సేకరణ వాహనానికి వేరు వేరుగా అందించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. గ్రామాన్ని చెత్త రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని పంచాయతీ అధికారులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మండలికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న డాక్టర్ వీరేంద్రనాథ్

267 ఆరోగ్య కేంద్రాల ప్రారంభోత్సవం చరిత్రలో నిలుస్తుంది



అవనిగడ్డ అక్టోబర్ 5 శ్రీ వార్తరాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజు 267 గ్రామీణ ఆరోగ్య కేంద్రాల ప్రారంభోత్సవం కార్యక్రమం చరిత్రలో నిలిచి పోతుందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఈ నెల 6వ తేదీ నందివాడ మండలం జనార్ధనపురంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఈ ప్రారంభోత్సవ మహోత్సవానికి శ్రీకారం చుట్టారు. ఈ మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం తరపున మచిలీపట్టణం నారాయణపురంయూ.పీ.హెచ్.సీ వైద్యాధికారి డాక్టర్ తోట వీరేంద్రనాథ్ అవనిగడ్డలో ఎమ్మెల్యేను కలిసి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ వారి ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యేకు అందజేశారు. రాష్ట్ర స్థాయిలో జరిగే ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు- గ్రామీణ ఆరోగ్య కేంద్రాల ప్రారంభోత్సవ వేడుకకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తరపున ఆహ్వానం పలికారు. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ అవనిగడ్డ నియోజకవర్గంలో 14 నూతన గ్రామీణ ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి, గత వైసీపీ ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన 15 గ్రామీణ ఆరోగ్య కేంద్రాల భవనాలు పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేసి గ్రామీణ వైద్య ఆరోగ్య సేవలు బలోపేతం చేసేందుకు సహకరించిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సేవా సేతు కరపత్రం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మండలి

267 ఆరోగ్య కేంద్రాల ప్రారంభోత్సవం చరిత్రలో నిలుస్తుంది



అవనిగడ్డ అక్టోబర్ 5 శ్రీవార్తరాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజు 267 గ్రామీణ ఆరోగ్య కేంద్రాల ప్రారంభోత్సవం కార్యక్రమం చరిత్రలో నిలిచి పోతుందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఈ నెల 6వ తేదీ నందివాడ మండలం జనార్ధనపురంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఈ ప్రారంభోత్సవ మహోత్సవానికి శ్రీకారం చుట్టారు. ఈ మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం తరపున మచిలీపట్టణం నారాయణపురంయూ.పీ.హెచ్.సీ వైద్యాధికారి డాక్టర్ తోట వీరేంద్రనాథ్ అవనిగడ్డలో ఎమ్మెల్యేను కలిసి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ వారి ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యేకు అందజేశారు. రాష్ట్ర స్థాయిలో జరిగే ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు- గ్రామీణ ఆరోగ్య కేంద్రాల ప్రారంభోత్సవ వేడుకకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తరపున ఆహ్వానం పలికారు. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ అవనిగడ్డ నియోజకవర్గంలో 14 నూతన గ్రామీణ ఆరోగ్య కేంద్రాల నిర్మాణానికి, గత వైసీపీ ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన 15 గ్రామీణ ఆరోగ్య కేంద్రాల భవనాలు పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేసి గ్రామీణ వైద్య ఆరోగ్య సేవలు బలోపేతం చేసేందుకు సహకరించిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభిస్తున్న ఎంపీ ఎమ్మెల్యేలు

సీసీ రోడ్డు నిర్మాణం ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే



అవనిగడ్డ అక్టోబర్ 5 శ్రీ వార్త అవనిగడ్డలో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను మచిలీపట్టణం ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సోమవారం ప్రారంభించారు. స్థానిక కొత్త వంతెన వద్ద నుంచి డీఎస్పీ కార్యాలయం వరకూ నూతన సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తన పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా చేపట్టిన పల్లె పండుగ-3.0 కార్యక్రమం పురస్కరించుకొని వీబీ-గ్రామ్-జీ నిధులు రూ.42 లక్షలతో ఈ రోడ్డు నిర్మాణం చేపట్టారు.

# రాష్ట్ర స్థాయి బాలికల కబడ్డీ పోటీలకు గోగినేని పాలెం హై స్కూల్ విద్యార్థులు ఎంపిక.



ఘంటసాల, శ్రీవార్త న్యూస్ :కబడ్డీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 52వ జిల్లా స్థాయి జూనియర్స్ బాల బాలికల కబడ్డీ సెలక్షన్స్ పమిడిముక్కల మండలం తాడంకి హైస్కూల్ నందు నిర్వహించారు. బాలికల విభాగంలో ఎన్ జి రంగా జిల్లా పరిషత్ హై స్కూల్ గోగినేనిపాలెం కు చెందిన పెనుమత్స యామిని కుమారి (9వ తరగతి) జిల్లా జట్టుకు ఎంపికైనది. 36 వ జిల్లాస్థాయి సబ్ జూనియర్స్ బాల బాలికల కబడ్డీ సెలక్షన్స్ పమిడిముక్కల మండలం అగ్నిపర్రు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఆదివారం జరిగినవి. ఎన్ జి రంగా జిల్లా పరిషత్ హై స్కూల్ గోగినేనిపాలెంకు చెందిన ఇద్దరు బాలికలు జిల్లా జట్టుకు ఎన్నికైనట్లు ప్రధానోపాధ్యాయిని లంకే కృష్ణకుమారి తెలిపారు. జిల్లా జట్టుకు ఎంపికైన లోకం లహరి(10 వ. త ), గారపాటి జాహ్నవి (9వ.త ) (స్టాండ్ బై గా), జూనియర్స్ విభాగంలో ఎంపికైన పెనుమత్స యామిని కుమారి లను, వీరికి శిక్షణ ఇచ్చిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ అప్పికట్ల రామారావును ప్రధానోపాధ్యాయిని లంకే కృష్ణకుమారి, ఎస్ఎంసి చైర్మన్ కుంపటి శ్రీలక్ష్మి, ఉపాధ్యాయ కార్యదర్శి మురాల పిచ్చేశ్వరరావు, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు అత్తులూరి గోపీచంద్, మల్లంపాటి పిచ్చేశ్వరరావు, గుత్తికొండ సుభాష్ చంద్రబోస్, పాఠశాల విద్యా కుటుంబం మరియు గ్రామ పెద్దలు అభినందించారు. ఫిజికల్ డైరెక్టర్ అప్పికట్ల రామారావు మాట్లాడుతూ 36వ సబ్ జూనియర్స్ బాలబాలికల రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు ఈనెల 10,11 12 తేదీలలో ఏలూరు జిల్లా నూజివీడులో జరుగుతాయని, 52వ జూనియర్స్ బాలబాలికల రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు మార్కాపురం జిల్లా మార్కాపురం నందు 16, 17, 18 లలో జరుగుతాయని రామారావు తెలియజేశారు

శ్రీ వార్త
జాతీయ తెలుగు దినపత్రిక


## మృతదేహాన్ని ఒడ్డుకు చేరుస్తున్న గ్రామస్తులు జాలర్లు

కృష్ణా నదిలో గల్లంతైన మునిపల్లి బాలస్వామి మృతదేహం లభ్యం.



అవనిగడ్డ అక్టోబర్ 5 శ్రీ వార్త కృష్ణా జిల్లా అవనిగడ్డ మండలం పాత ఎడ్లంక గ్రామంలో అక్టోబర్ 4 ఆదివారం సాయంత్రం పశువులు మేపడానికిమధ్య లంకకు వెళ్లి తిరిగి వస్తూ ప్రమాదవశాత్తు కృష్ణానదిలో మునిగిపోయిన మునిపల్లి బాలస్వామి 70" మృతదేహం సోమవారం తెల్లవారుజామున సుమారు 6 గంటలకు లభ్యం కావడం జరిగింది ఆదివారం సాయంత్రం నుండి గ్రామస్తులు జాలర్లు నాలుగు పడవలపై గాలించగా సోమవారం తెల్లవారుజామున బాలస్వామి మృతదేహం లభ్యమయింది. ఈ సంఘటనతో పాతఎడ్లంక గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి

## చీడపీడల సమగ్ర యాజమాన్యంపై అవగాహన -ఘనంగా ఏ.ఆర్.ఎస్. లో "రబీ విత్తన దినోత్సవం"



ఘంటసాల, శ్రీవార్త న్యూస్ :మండల కేంద్రమైన ఘంటసాల వ్యవసాయ పరిశోధన స్థానం నందు సీనియర్ శాస్త్రవేత్త డా. ఎన్. హరిసత్యనారాయణ ఆధ్వర్యంలో రభి విత్తన దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వరి, మాగాణ అపరాల్లో రైతాంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు రబీకి అనువైన మినుము, పెసర పంటలో, మేలైన వంగడాల ఎంపికలో పాటించవలసిన సూచనలు విశదీకరించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రధానోపాధ్యాయురాలు, డా. వి. విశాలాక్షి మినుము, పెసర పైర్ల పై వ చీడ పీడలు – సమగ్ర యాజమాన్యం గూర్చి వివరించారు. కె వి కే సమన్వయకర్త డా . డి. సంధారరణ, రైతులను నాణ్యమైన విత్తనాలను విశ్వవిద్యాలయ పరిధిలోని సంస్థల నుండి కొనుగోలు చేయవలసినదిగా కోరారు. మండల వ్యవసాయ అధికారిణి, డి. అనూష, సబ్సిడీపైన మినుము విత్తనాలను నవంబరు మాసంలో అందించండం జరుగుతుందన్నారు.ఉత్తమ రైతు, . కొల్లి సాంబశివారెడ్డి సన్మానించడం జరిగింది. రీసెర్చ్ అసోసియేట్, డా. నాగ హరిచందన, అపరాల పంటలతో ముఖ్యమైన తెగుళ్ళు – సర్రగ సస్యరక్షణ విషయాలను క్లుప్తంగా వివరించారు. జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ. సీనియర్ శాస్త్రవేత్త డా. జె. పద్మావతి, శాస్త్రవేత్త, డా. యు. నిఖిల్ సాగర్, రీసెర్చ్ అసోసియేట్, రైతులు సిబ్బంది, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## కోడూరు లో సమస్యల కొరకై పోరాడుతున్న వీఆర్ఏల దీక్ష 19వ రోజుకు చేరింది





కోడూరు, శ్రీ వార్త న్యూస్ కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గం కోడూరు మండలం ప్రధాన కేంద్రమైన విఆర్ఓ కార్యాలయము నందు వీఆర్ఏ లు సమస్యలు పై పోరాటం చేస్తున్న వీఆర్ఏల డిమాండ్లను తీర్చాలని కోడూరు మండలంలో ని పలు గ్రామాల్లో పనిచేయుచున్న వీఆర్ఏ లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలు వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలి నామీనుగా పనిచేస్తున్న వీఆర్ఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి అర్హులకు ప్రమోషన్ ఇవ్వాలి కారుణ్య నియామకాలు చేపట్టాలి వీఆర్ఏల నుండి వీఆర్వోగా ప్రమోషన్ జీవో 13 సీనియర్ కి ప్రకారం ఇంటర్ క్వాలిఫికేషన్ తో ప్రమోషన్ ఇవ్వాలి డిమాండ్ లను పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ గత19 రోజులుగా కోడూరు మండలం వీఆర్ఏలు వీఆర్వో కార్యాలయం వద్ద చేపట్టిన నిరాహారదీక్షలు సోమవారం కు 19రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వీఆర్ఏ కు సంఘీభావముగా అవనిగడ్డ నియోజకవర్గం బిఎస్పి నాయకులు, బీఎస్పీ అవనిగడ్డ నియోజకవర్గం బీఎస్పీ అధ్యక్షుడు మద్దాల బాలయ్య , అత్తోట రమేష్ మండల అధ్యక్షుడు, కుచ్చెళ్ల పార్టీ విజయ్ వర్ధన్ అవనిగడ్డ నియోజకవర్గ ఇన్చార్జ్ కోడూరు మరియు వీఆర్ఏ ముక్కు సోమయ్య సంఘ అధ్యక్షుడు నాము గోపీచంద్ ఉపాధ్యక్షుడు వల్లభనేని లక్ష్మయ్య మరియు పరిసర ప్రాంతాల్లో నాయకులు అధికారులువీఆర్ఏల ను పరామర్శించి సంఘీభావం తెలిపారు.

## దోనేపూడి గోపాలరావుకు మరణం తీరని లోటు- విక్కుర్తి రాంబాబు -ఆయన చిత్రపటానికి ఘన నివాళులు



విశాలాంధ్ర - ఘంటసాల: కేడీసీసీ బ్యాంకు విశ్రాంత మేనేజర్ దోనేపూడి గోపాలరావు పెద్దకర్మ సోమవారం ఘంటసాల లోని అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి కల్యాణ మండపంలో జరిగింది. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావు సోదరుడు విక్కుర్తి రాంబాబు హాజరయ్యారు. దోనేపూడి గోపాలరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, గోపాలరావు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు పిఎసిఎస్ అధ్యక్షులు, బండి పరాత్పరరావు, జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వచ్ఛాంధ్ర అవార్డు అందుకున్న జెడ్పీ సీఈఓ డా. జె. అరుణ

ఎన్టీఆర్ జిల్లాకు స్వచ్ఛ రథం అవార్డుల పంట




విజయవాడ, శ్రీ వార్త న్యూస్:ఎన్టీఆర్ జిల్లాలో స్వచ్ఛత కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి ఉత్తమ పనితీరు కనబరిచినందుకు గాను జిల్లా పరిషత్ సీఈఓ డా. జె. అరుణకు ప్రతిష్టాత్మక స్వచ్ఛాంధ్ర అవార్డు లభించింది.వివరాల్లోకి వెళితే... స్వచ్ఛత బెస్ట్ పెర్ఫార్మెన్స్ కేటగిరీలో జిల్లా స్థాయి స్వచ్ఛ రథం విభాగంలో ఈ అవార్డును స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ప్రకటించింది. ఉమ్మడి కృష్ణా జిల్లాలో ముఖ్య




కార్యనిర్వహణాధికారిగా బాధ్యతలు చేపట్టిన అనతి కాలంలోనే స్వచ్ఛత కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసి జిల్లాలో ఉత్తమ ఫలితాలు సాధించినందుకు గాను ఆమెకు ఈ పురస్కారం దక్కింది.తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఈరోజు నిర్వహించిన ఎన్టీఆర్ జిల్లా స్థాయి స్వచ్ఛ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీషా చేతుల మీదుగా డా. జె. అరుణ షీల్డ్ మరియు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు డా. జె. అరుణను అభినందించారు. ఉమ్మడి జిల్లాలోని స్వచ్ఛ రథంనకు రాష్ట్ర మరియు జిల్లా స్థాయి అవార్డులు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## సీనియర్ పాత్రికేయులు ఎస్ ఎస్ ఆర్ ఆంజనేయులు దంపతుల ఆశీర్వాదం తీసుకున్న శ్రీ వార్త ఎడిటర్ కూరేటి సతీష్



కృష్ణాజిల్లా శ్రీ వార్త న్యూస్:సీనియర్ పాత్రికేయులు, ఆధ్యాత్మిక వేత్త, పలు సేవా కార్యక్రమాల నిర్వాహకులు, సామాజిక సేవకులు అయిన పెద్దలు ఎస్ .ఎస్.ఆర్ ఆంజనేయులు దంపతులను శ్రీ వార్త పేపర్ ఎడిటర్ కూరేటి సతీష్ మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా వారినీ పశ్చిమ గోదావరి జిల్లా లంకల కోడేరులో కూరేటి సతీష్, ఎస్ ఎస్ ఆర్ ఆంజనేయులు దంపతులను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. పాత్రికేయ రంగంలో తన ప్రస్థానం, శ్రీ వార్త పత్రిక ద్వారా అందిస్తున్న సేవలను వారికి వివరించారు.ఈ సందర్భంగా ఎస్ ఎస్ ఆర్ ఆంజనేయులు మాట్లాడుతూ,పాత్రికేయ వృత్తి అత్యంత బాధ్యతాయుతమైనదని, నిజాన్ని నిర్భయంగా ప్రజల ముందుకు తీసుకెళ్లడమే నిజమైన జర్నలిజమని అన్నారు. శ్రీ వార్త పత్రిక మరింత అభివృద్ధి చెంది ప్రజల గొంతుకగా నిలవాలని ఆకాంక్షిస్తూ, తన సహకారం ఎల్లవేళల ఉంటుందని కూరేటి సతీష్ కు తన ఆశీస్సులు అందించారు. ఆధ్యాత్మిక, సేవా మార్గంలో ముందుకు సాగుతూనే సమాజ శ్రేయస్సు కోసం పత్రిక ద్వారా కృషి చేయాలని సూచించారు.ఎడిటర్ కూరేటి సతీష్ మాట్లాడుతూ,సీనియర్ పాత్రికేయులుగా, ఆధ్యాత్మిక వేత్తగా ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తున్న ఎస్ ఎస్ ఆర్ ఆంజనేయులు ఆశీర్వాదం తీసుకోవడం తనకు ఎంతో సంతోషంగా ఉందని,వారి సూచనలు, సలహాలు తనకు ఎల్లప్పుడూ మార్గదర్శకంగా ఉంటాయని ఆయన అడుగు జాడల్లో నడుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర రిపోర్టర్ పీ. వాసు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలోని మొత్తం డ్రైనేజీ వ్యవస్థను సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌కు అనుసంధానించాలి

ప్లాంట్‌ను క్రమం తప్పకుండా వినియోగంలోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపట్టాలి

సేరివేల్పూరులో సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



గుడివాడ శ్రీ వార్త న్యూస్:గుడివాడ రూరల్ మండలం సేరివేల్పూరు గ్రామంలోని సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను కృష్ణా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ డీకే బాలాజీ సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ప్లాంట్ పనితీరు, మురుగునీటి శుద్ధి ప్రక్రియ, గ్రామంలోని డ్రైనేజీ వ్యవస్థకు ప్లాంట్ అనుసంధానం తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించి సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే మురుగునీరు గ్రామంలోని డ్రైనేజీ వ్యవస్థ ద్వారా పూర్తిస్థాయిలో సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌కు చేరుకునేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత పంచాయతీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామంలో మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోకుండా, మొత్తం డ్రైనేజీ వ్యవస్థను ప్లాంట్‌తో అనుసంధానం చేసి మురుగునీటిని శాస్త్రీయ పద్ధతిలో శుద్ధి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను క్రమం తప్పకుండా, నిరంతరాయంగా వినియోగించుకునే విధంగా అవసరమైన సాంకేతిక, నిర్వహణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్లాంట్‌లోని యంత్రాలు, పరికరాలు సక్రమంగా పనిచేసేలా ఎప్పటికప్పుడు నిర్వహణ చేపట్టాలని, అవసరమైన మరమ్మతులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు.గ్రామంలోని డ్రైనేజీ లైన్ల పరిస్థితిని సమగ్రంగా పరిశీలించి,అవసరమైన చోట్ల మరమ్మతులు, అనుసంధాన పనులు చేపట్టాలని, మురుగునీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు పారిశుద్ధ్యపరమైన ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ద్వారా మురుగునీటిని శాస్త్రీయంగా శుద్ధి చేయడం వల్ల గ్రామంలో పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుపడటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. శుద్ధి చేసిన నీటిని నిబంధనలకు అనుగుణంగా పునర్వినియోగించుకునే అవకాశాలను కూడా పరిశీలించాలని సూచించారు.ప్లాంట్ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను కాపాడాలని, దుర్వాసన, దోమల వ్యాప్తి వంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామంలోని డ్రైనేజీ వ్యవస్థ, సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్వహణకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ, ఆర్‌డబ్ల్యూఎస్, కృష్ణా,ఆర్‌డీఓ, గుడివాడ, సంబంధిత పంచాయతీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశేష అలంకరణలో బాల శివశంకర్ భగవాన్ బావ శివశంకర్ భగవాన్ కు విశేష పూజలు



అవనిగడ్డ అక్టోబర్ 5 శ్రీ వార్త మండల పరిధిలోని దక్షిణ చిరువోలు లంక మోపిదేవి మండల పరిధిలోని కోసూరు వారి పాలెం కృష్ణా నదీ పాయల నడుమ స్వయంగా వెలసిన బాల శివశంకర్ భగవాన్ కు ప్రత్యేక పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహించారు ఆలయ నిర్వాహక గుడిసేవ విజయలక్ష్మి ఆధ్వర్యంలో పరా బావ నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు భాద్రపద మాసం కృష్ణ పక్షం దశమి తిది సోమవారాన్ని పురస్కరించుకొని ఆలయ నిర్వహకురాలు బాల శివశంకర్ భగవాన్ కు విశేష పూజలు అర్చనలు సుబ్బయ్య శాస్త్రి అభిషేకాలు నిర్వహించి గోత్ర నామాలతో పూజలు చేసి స్వామివారిని విశేషంగా అలంకరించారు ఈ సందర్భంగా సుదీర్ఘ ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివచ్చి ఆలయ ఆవరణలో గల గణనాథుని పూజించి నాగేంద్ర స్వామివారికి పసుపు కుంకుమలతో పూజలు నిర్వహించి టెంకాయలు సమర్పించి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను ఆలయ నిర్వహకరాలు గుడిసేవ విజయలక్ష్మి స్వయంగా పర్యవేక్షించారు.

# పరిశుభ్రతలో ప్రతిభ.. అవార్డుల్లో ప్రతిష్ఠ

ఎన్టీఆర్ జిల్లాకు 69 జిల్లాస్థాయి పురస్కారాలు

విజేతలకు 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్, ఎమ్మెల్సీ వర్ల రామయ్య, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, వీఎంసీ ధ్యానచంద్ర హెచ్ఎం అభినందనలు



విజయవాడ శ్రీ వార్త న్యూస్;విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో సోమవారం జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛాంధ్ర జిల్లాస్థాయి పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. స్వచ్ఛ మునిసిపాలిటీలు, స్వచ్ఛ గ్రామపంచాయతీలు, స్వచ్ఛ విలేజ్ ఆర్గనైజేషన్స్, స్వచ్ఛ పాఠశాలలు, స్వచ్ఛ అంగన్వాడీలు, స్వచ్ఛ ఆసుపత్రులు, స్వచ్ఛ వసతిగృహాలు తదితర కేటగిరీల్లో మొత్తం 69 అవార్డులు లభించాయి. వీటిని 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్, ఎమ్మెల్సీ వర్ల రామయ్య, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, వీఎంసీ ధ్యానచంద్ర విజేతలకు అందజేసి అభినందనలు తెలిపారు. స్వచ్ఛతా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలుచేస్తూ జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చిన స్వచ్ఛ సైనికులను ప్రశంసించారు. స్వచ్ఛ




ప్రభుత్వ కార్యాలయంగా జిల్లా కలెక్టరేట్ అవార్డు సాధించగా కలెక్టర్ లక్ష్మీశ అవార్డును స్వీకరించారు. అదేవిధంగా స్వచ్ఛ ప్రభుత్వ కార్యాలయంగా వీఎంసీ ప్రధాన కార్యాలయం కూడా అవార్డును సొంతం చేసుకుంది. స్వచ్ఛ మునిసిపాలిటీగా తిరువూరు మునిసిపాలిటీ అవార్డును కైవసం చేసుకుంది. గంపలగూడెం... గండ్రాయి, మైలవరం, గూడవల్లి, జూపూడి గ్రామపంచాయతీలు స్వచ్ఛ గ్రామపంచాయతీల కేటగిరీలో పురస్కారాలు పొందాయి. వ్యర్థాల నిర్వహణలో అత్యుత్తమ స్టార్టప్స్ కేటగిరీలో సిసిర ఎలిమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ అవార్డును సొంతం చేసుకుంది.స్వచ్ఛతతోనే సమగ్ర అభివృద్ధి: లంకా దినకర్కార్యక్రమం సందర్భంగా 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాల్లో స్వచ్ఛతకు అత్యంత ప్రాధాన్యత ఉందని, గ్రామ స్వరాజ్యంతో పాటు దేశవ్యాప్తంగా పరిశుభ్రతను పాటించినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యాలను సాధించాలంటే కేవలం జీడీపీ, ఆర్థిక గణాంకాలపై దృష్టిపెట్టడం మాత్రమే కాకుండా పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్యం, సహజ వనరుల సంరక్షణకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.ఎమ్మెల్సీ వర్ల రామయ్య మాట్లాడుతూ, అన్నింటా స్వచ్ఛత అనేది మనిషి జీవన ప్రమాణాలను పెంచుతుందన్నారు. స్వచ్ఛతకు సంబంధించి గౌరవ ప్రధానమంత్రి, గౌరవ ముఖ్యమంత్రి ఆశయాల సాధనలో ప్రజలు కీలక భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని, ప్రతి కుటుంబం, ప్రతి పాఠశాల, ప్రతి సంస్థ, ప్రతి స్థానిక సంస్థ స్వచ్ఛతను ఒక ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ, పరిశుభ్రమైన పరిసరాలు మన ఆరోగ్యాన్నే కాకుండా మన ఆలోచనా విధానాన్ని, మానసిక ఉల్లాసాన్ని కూడా ప్రభావితం చేస్తాయన్నారు. మనచుట్టూ ఉన్న వాతావరణం పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉన్నప్పుడు మనలో సానుకూల ఆలోచనలు పెంపొందడంతో పాటు ఉత్సాహం, ప్రశాంతత, బాధ్యతాయుతమైన ప్రవర్తనకు దోహదపడుతుందని పేర్కొన్నారు. స్వచ్ఛతలో ఎన్టీఆర్ జిల్లాను రాష్ట్రానికే ఆదర్శంగా నిలపడంలో సమష్టిగా కృషిచేద్దామని పిలుపునిచ్చారు.విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం మాట్లాడుతూ ఇప్పటి 69 జిల్లాస్థాయి అవార్డుల స్ఫూర్తితో వచ్చే ఏడాది 100 అవార్డుల సాధన లక్ష్యంగా పనిచేద్దామని పేర్కొన్నారు. విజయవాడ నగరం స్వచ్ఛత, పారిశుధ్య నిర్వహణలో నిరంతరం మెరుగైన ఫలితాలు సాధిస్తూ జాతీయస్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందుతోందన్నారు. స్వచ్ఛ వాయు సర్వేక్షణ్‌లోనూ సత్తా చాటినట్లు తెలిపారు.కార్యక్రమంలో జెడ్పీ సీఈవో జె.అరుణ, డీపీవో టి.సీతామహాలక్ష్మి,వీఎంసీ అడిషనల్ కమిషనర్లు ఎ.రవీంద్రరావు, కె.శకుంతల, చీఫ్ ఇంజనీర్ పి.సత్యకుమారి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సీహెచ్ నిర్మల గ్లోరీ, డిప్యూటీ కమిషనర్ జి.సృజన తదితరులతో పాటు జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థి విజయమే తన విజయంగా భావించిప్రతి అడుగులోనూ అండగానిలిచే వ్యక్తి ఉపాధ్యాయుడు.

### ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి




మానకొండూర్ అక్టోబర్ 5 ప్రతినిధి :పుస్తకాల్లోని పాఠాలతో పాటు జీవిత పాఠాలను నేర్పించేవారే నిజమైన గురువుసమాజానికి జ్ఞానం నైతికత మానవతా విలువలను అందించే శక్తివంతమైన మార్గదర్శకులు ఉపాధ్యాయులనిగురువు చూపిన మార్గం విద్యార్థి జీవితానికి వెలుగుబాటగా నిలుస్తుందని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వినరేందర్ రెడ్డి గారు ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో నిర్వహించినటువంటి ప్రత్యేక వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు ఒక మంచి ఉపాధ్యాయుడు ఒక మంచి విద్యార్థిని మాత్రమే కాదుఒక మంచి పౌరుడిని కూడా తీర్చిదిద్దుతాడని వారి అంకితభావం, సహనం సేవా స్ఫూర్తి విద్యా వ్యవస్థకు బలమైన పునాది అని వారు అభివర్ణించారు. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ 5వ తేదీన ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారని. ఉపాధ్యాయుల సేవలను గౌరవించడం వారి ప్రాధాన్యతను గుర్తించడం ఈ రోజు ప్రధాన ఉద్దేశ్యమనిఆయన అన్నారు ఉత్తమ ఉపాధ్యాయులు ఉత్తమ విద్యార్థులను ఉత్తమ విద్యార్థులు ఉత్తమ సమాజాన్ని నిర్మిస్తారని పేర్కొన్నారు వేడుకల సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు చాలా ఆలోచింపచేసాయి విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికై ప్రత్యేక ప్రణాళికలను రూపొందించి అమలు చేస్తూ ఘన విజయాల వైపు పయనింపచేస్తున్న ఉపాధ్యాయులందరిని నరేందర్ రెడ్డి ఘనంగా సత్కరించారువిద్యారంగా అభివృద్ధిపై అహర్నిశలు కృషి చేస్తున్న నరేందర్ రెడ్డి నిఉపాధ్యాయులందరూ ఘనంగా సత్కరించారుఈ కార్యక్రమంలో పాఠశాలప్రిన్సిపాల్ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు'

# జిల్లాలో ఆహార భద్రత ప్రమాణాలు పటిష్టంగా అమలు చేయాలి...

### ఆహార వ్యాపార సంస్థల లైసెన్సులు, నాణ్యత ప్రమాణాలపై నిరంతర తనిఖీలు నిర్వహించాలి...

### జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్




జగిత్యాల జిల్లా, అక్టోబర్ 05, :జిల్లాలో ఆహార భద్రత ప్రమాణాలను పటిష్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులతో కలెక్టరేట్ లో మిని సమావేశం మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూఅంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, రెసిడెన్షియల్ హాస్టళ్లలో చిన్నారులకు నాణ్యమైన, సురక్షితమైన ఆహారం అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. అదే విధంగా హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు, స్ట్రీట్ ఫుడ్, మెస్‌లలో ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించేలా నిరంతరం తనిఖీలు నిర్వహించాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కిరాణా దుకాణాలు, సూపర్ మార్కెట్లలో ఆహార పదార్థాల నాణ్యత, గడువు తేదీలు, నిల్వ విధానాన్ని పరిశీలించాలని, ప్రజలకు అందించే తాగునీటి శుభ్రత, నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని జిల్లాలో ఆహార భద్రతను మరింత పటిష్టం చేసేలా సమగ్ర చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, రెసిడెన్షియల్ హాస్టళ్లలో ఫుడ్ సేఫ్టీ ప్రమాణాలను తప్పనిసరిగా పాటించేలా చూడాలని, చిన్నారులకు అందించే ఆహార పదార్థాల నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు. వంటశాలల పరిశుభ్రత, ఆహార పదార్థాల నిల్వ, వంట ప్రక్రియ, తాగునీటి నాణ్యత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు.హోటళ్లు, రెస్టారెంట్లు, స్ట్రీట్ ఫుడ్, టిఫిన్ సెంటర్లు, మెస్‌లలో ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించేలా అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తూ నాణ్యత లేని ఆహారాన్ని విక్రయించే సంస్థలపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.కిరాణా దుకాణాలు, సూపర్ మార్కెట్లలో విక్రయించే ఆహార పదార్థాల నాణ్యత, గడువు తేదీలు, నిల్వ విధానం, ప్యాకేజింగ్ తదితర అంశాలను పరిశీలించాలని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించని ఆహార పదార్థాల విక్రయాలను నిరోధించి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలకు అందించే తాగునీటి శుభ్రత, నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. నీటి వనరులు, సరఫరా వ్యవస్థలు, తాగునీటి నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జిల్లాలో ఆహార భద్రతను మరింత పటిష్టం చేసేందుకు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని సమగ్ర కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సూచించారు. ఆహార భద్రత నిబంధనలపై వ్యాపార సంస్థల నిర్వాహకులకు, ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు నిబంధనల అమలుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష, డిపివో మదన్ మోహన్, డి డబ్ల్యు ఓ భాస్కర్ సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం, ప్రభుత్వ అవసరాలకు ఎన్ని ఎకరాల భూమిని తీసుకున్నారు

### తెలంగాణ భూభారతి సమితి జిల్లా అధ్యక్షులు మంద సాంబయ్య



భూపాలపల్లి నియోజకవర్గ ప్రతినిధి అక్టోబర్ 05జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రభుత్వ అవసరాలకు ప్రభుత్వం ఎన్ని ఎకరాల భూమిని పేద ప్రజల వద్ద నుంచి తీసుకున్నారని మంద సాంబయ్య ప్రజావాణిలో ఆర్టిఐ కింద దరఖాస్తు చేసినారు. అట్టి వివరాలను జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఎన్ని ఎకరాల అసైన్ ల్యాండ్ ఉంది? వాటి వివరాలు, సీలింగ్ మిగులు భూములు ఎన్ని ఎకరాలు ఉంది?వాటి వివరాలు? భూదాన్ భూములు ఎన్ని ఎకరాలు?ఉన్నాయి వాటి వివరాలు ప్రభుత్వ అసైన్డ్ భూములు పేదలకు ఇచ్చినది ఎన్ని ఎకరాలు? ఎల్ ఎ ఆక్ట్ కింద ఇచ్చిన భూములు ఎన్ని ఎకరాలు? వాటి వివరాలను ప్రతి రకంలో మండలాల వారీగా, గ్రామాల వారిగా సర్వే నెంబర్లతో సహా జాబితా కావాలని అంతేకాకుండా ప్రతి రకంలో పేదలకు ఎన్ని ఎకరాల పట్టాలిచ్చారు ఎన్ని ఎకరాలు ఇంకా ప్రభుత్వం దగ్గర ఉంది ఎన్ని ఎకరాలు అక్రమాలకు గురయింది వాటి యొక్క వివరాలు అసైన్డ్ భూములు రిజిస్టర్ కానీ కాపీ రికార్డులను ఇవ్వాలని ప్రజావాణిలో దరఖాస్తు ఇచ్చారు. వాటి వివరాలు నక్కలతో సహా ఇవ్వాలని కలెక్టర్ ని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ భూభారతి సమితి మండల అధ్యక్షులు నిమ్మల భద్రయ్య, కటుకూరి ఐలయ్య పాల్గొన్నారు

## పులిగడ్డ - పెనుమూడి వారధికి పేరు మార్చాలి

### రాజకీయాలకు అతీతంగా సింహాద్రి రమేష్ బాబు పేరు పెట్టాలి

అవనిగడ్డ అక్టోబర్ 5 శ్రీ వార్త వారధి నిర్మాణానికి కృషిచేసిన మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు కృషికి గుర్తింపుగా ఆయన పేరు పెట్టాలని వైసిపి యువనేత యువ న్యాయవాది బడే గౌతమ్ అన్నారు ప్రభుత్వం పునః పరిశీలన చేసి కృష్ణా వారధి పేరుపై వాస్తవాలు వెలుగులోకి తీసుకురావాలి పెనుమూడి వారధికి మండలి వెంకట కృష్ణారావు చేసిన కృషి ఏమి లేదని ఆయన పేరు పెట్టడానికి వారధి కృషికి ఆయన చేసినదేమీ లేదని గౌతం అన్నారు. సోమవారం గౌతం మీడియాతో మాట్లాడుతూ ప్రజల ఎన్నో ఏళ్ల కళ కృష్ణానదిపై రాజకీయాలకు అతీతంగా సింహాద్రి రమేష్ కృషికి గుర్తింపుగా వారధికి ఆయన పేరు పెట్టాలి. అయితే ప్రజల ఎన్నో ఏళ్ళ కల కృష్ణా నదిపై పులిగడ్డ - పెనుమూడి వారధి నిర్మాణానికి కృషి చేసిన వ్యక్తులలో కీలక పాత్ర పోషించి ఎన్నో రోజుల పోరాటాన్ని విజయవంతంగా ముందుండి నడిపించి కృషి చేసింది అవనిగడ్డ మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు. కానీ అసలు వాస్తవాలను పక్కన పెట్టి ప్రజా ఉద్యమ ఫలిత దోపిడీకి పాల్పడి అవాస్తవాలను ప్రచారం చేస్తూ, ప్రజలను మరియు ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించి, కేవలం రాజకీయ లబ్ధి కోసం వారధి సాధనకు కామ్రేడ్ చూటే అధ్యక్షతన ఏర్పాటు చేసిన అఖిల పక్ష కమిటీ ను సైతం అగౌరపరుస్తూ, రాజీనామా లేఖను స్పీకర్ కు పంపకుండా ముఖ్య మంత్రి కి పంపుతూ దొంగ రాజీనామా చేసి వారధికి మండలి బుద్ధ ప్రసాద్ తన తండ్రి పేరును మరియు వారి విగ్రహాన్ని ఏర్పాటు చేయించుకున్నారని గౌతమ్ తెలిపారు. వారధి నిర్మాణం కోసం రమేష్ తో పాటుగా కృషి చేసిన వారిలో ఎంతో మంది సామాన్య ప్రజలు, న్యాయవాదులు, ప్రజా ప్రతినిధిలు, నాయకులు మరియు ఎందరో గొప్ప వ్యక్తులు ఉన్నారని, పోరాటానికి ఆర్థికంగా కూడా ఎంతో సహాయం చేస్తూ వారిని ముందుండి నడిపించిన సింహాద్రి రమేష్ బాబు పాత్రను విస్మరించి మరొకరి పేరును కొనసాగించడం సముచితం కాదనే అభిప్రాయం మరియు అసంతృప్తి ప్రజల్లో నేటికీ ఉందని గౌతమ్ చెప్పారు. వంతెన సాధనలో వాస్తవంగా ఎవరి కృషి ఉందో ఆధారాలతో నిర్ధారించిన తర్వాత పేరును నిర్ణయిస్తే చాలా బాగుండేదని కానీ అలా జరగకపోవడం చాలా బాధాకరమని గౌతమ్ తెలుపుతూ నేటికైనా చరిత్రను రాజకీయ అనుకూలతలతో కాకుండా వాస్తవాలతో నమోదు చేయాలని, వారధి కోసం కష్టపడిన వారి పాత్రకు తగిన గౌరవం దక్కాలని గౌతమ్ కోరుతూ వారధి సాధనకు సింహాద్రి రమేష్ పాత్రను ప్రభుత్వం పునఃపరిశీలించి, ఆయన సేవలకు గుర్తింపుగా పులిగడ్డ - పెనుమూడి వారధికి "సింహాద్రి రమేష్ వారధి"గా పేరు మార్చాలని గౌతమ్ డిమాండ్ చేస్తూ ఆంధ్ర ప్రదేశ్ చీఫ్ సెక్రటరీ కు లేఖ పంపటం జరిగింది అని చెప్పారు.

## ఘనంగా గ్యార్వీ షరీఫ్ వేడుకలు.. భక్తిశ్రద్ధలతో లంగర్ షరీఫ్ విందు



నందిగామ, అక్టోబర్ 5 , శ్రీ వార్త న్యూస్: నందిగామ పట్టణంలో టీబి రోడ్ మయూరి సెంటర్ నందు మార్హూమ్ షేక్ అబ్బాస్ కుమారులు అబ్దుల్ హలీమ్,కరీముల్లా,గౌస్ ల ఆధ్వర్యంలో గ్యార్వీ షరీఫ్ వేడుకలు ఆదివారం ఘనంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముందుగా వారి స్వగృహంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.గ్యార్వీ షరీఫ్ అనేది సోదరభావానికి, త్యాగానికి ప్రతీక. హజ్రత్ గౌసె ఆజం ఆశీస్సులతో



ప్రతి ఏటా ఈ లంగర్ షరీఫ్ ను నిర్వహిస్తున్నాం. ఈ ఆత్మీయ విందులో పాల్గొనడం ద్వారా అల్లాహ్ దీవెనలు పొందడం, ప్రతి సంవత్సరం గౌసేపాక్ పండగ ఘనంగా చేసుకోవడానికి శక్తిని ఇవ్వడం సంతోషంగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ వేడుకలలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వివిధ శాఖల అధికారులు,ముస్లిం సోదరులు, సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్ లో పంచాయతీ నిధుల పీకల్లోతు లూటీ..

## ఫేక్ బిల్లులతో జేబులు నింపుకుంటున్న సర్పంచ్-కార్యదర్శులు!

### బిల్లులన్నీ ఉన్నాయంటూ బుకాయింపు.. అభివృద్ధి శూన్యం.. అవినీతి అధికారులను సస్పెండ్ చేయాలని గ్రామాల్లో రగులుతున్న ఆగ్రహం




కొమురం భీం ఆసిఫాబాద్,కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో గ్రామ పంచాయతీల నిధుల దోపిడీ యథేచ్ఛగా సాగుతోంది. పాలన పేరుతో జరుగుతున్న ఈ దందా ఇప్పుడు బట్టబయలవుతోంది. జిల్లాలోని పలు మండలాల్లోని గ్రామ పంచాయతీలలో కొందరు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు కుమ్మక్కై ఫేక్ బిల్లుల జోరు దందా నడిపిస్తూ ప్రభుత్వం విడుదల చేస్తున్న అభివృద్ధి నిధులను అడ్డగోలుగా మింగేస్తున్నారనే ఆరోపణలు సంచలనం రేపుతున్నాయి.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి గ్రామ అభివృద్ధి కోసం వచ్చే 14, 15వ ఆర్థిక సంఘం నిధులు, ఉపాధి హామీ నిధులకు నకిలీ బిల్లులను సృష్టించి నొక్కేస్తున్నట్లు తెలుస్తోంది. గ్రామంలో సిసి రోడ్లు వేశామని, డ్రైనేజీలు కట్టామని, వీధి దీపాలు, మరుగుదొడ్లు నిర్మించామని కాగితాలపైనే బిల్లులు చూపించి లక్షలాది రూపాయలను స్వాహా చేస్తున్నారు. నిజానికి క్షేత్రస్థాయిలో ఒక్క అభివృద్ధి పని కూడా కనిపించడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు.గ్రామానికి ఎంత నిధులు వచ్చాయి, ఏ పనులకు ఖర్చు చేశారని ప్రజలు ప్రశ్నిస్తే, సదరు సర్పంచ్, కార్యదర్శులు "మా దగ్గర అన్ని బిల్లులు పక్కాగా ఉన్నాయి, లెక్కలతో సహా ఉన్నాయి, మేము గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్నాం" అంటూ దబాయింపు ధోరణిలో సమాధానం ఇచ్చి తప్పించుకుంటున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవ పరిస్థితి తమకు తెలుసునని, గ్రామంలో అభివృద్ధి జరిగిందో లేదో తామే ప్రత్యక్ష సాక్షులమని వారు అంటున్నారు.ఈ ఫేక్ బిల్లుల దందాపై జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి జోక్యం చేసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అవినీతికి పాల్పడుతూ ప్రజాధనాన్ని దోచుకుంటున్న సర్పంచులు, కార్యదర్శులను తక్షణమే సస్పెండ్ చేయాలని, వారిపై ఉన్నతస్థాయి విచారణకు ఆదేశించి, నిధుల దుర్వినియోగంపై పూర్తి ఆడిట్ చేయాలని వేడుకుంటున్నారు. ఈ దోపిడీపై సమగ్ర విచారణ జరిపి దోషులపై కఠిన చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.

## ఎండిఓ కు వినతి పత్రం ఇస్తున్న రెడ్ క్రాస్ సభ్యులు

## స్వచ్ఛ పులిగడ్డకు జెసిబి ఏర్పాటు చేయండి.



అవనిగడ్డ అక్టోబర్ 5 శ్రీ వార్త స్వచ్ఛ్ ఆంధ్ర 2026 లో భాగంగా దివిసీమకు ముఖ ద్వారమైన పులిగడ్డను స్వచ్ఛ పులిగడ్డగా తయారు చేయాలనే సంకల్పంతో ఇండియన్ రెడ్ క్రాస్ అవనిగడ్డ సభ్యులు ముందుకు వచ్చారని పులిగడ్డ నుండి అవనిగడ్డ వరకు ప్రధాన రహదారికి ఇరువైపులా పిచ్చి మొక్కలను తొలగించి చెత్తాచెదారం శుభ్రం చేసి చూడటానికి శుభ్రతగా ఉండేలా అభివృద్ధి చేయడానికి కంకణం కట్టుకున్నామని దీని నిమిత్తం జెసిబి ని ఏర్పాటు చేయాలని ఇన్చార్జి ఎంపీడీవో వనజకు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రులు కలెక్టర్ ఇతర అధికారులు అనేకమంది పెద్దలు సందర్భానుసారంగా ప్రధాన రహదారి ద్వారానే అవనిగడ్డ కి వస్తున్నారని రహదారి ఈ విధంగా ఉండటం దృష్టిలో పెట్టుకొని అది మన అందరికీ అవమానకరంగా భావించి రహదారి కిరువైపులా జంగిల్ క్లియరెన్స్ చేయడానికి పూల మొక్కలు నాటి వాటి పరిరక్షణ చేపట్టి నందనవనంలా చేస్తే ఆ రహదారిలో వెళ్లే పెద్దలుకు ఆహ్లాదకరం కలిగిస్తుందని దీని నిమిత్తం జెసిబికి అయ్యే ఖర్చులను పంచాయతీ నిధులనుండి మంజూరు చేయాలని రెడ్ క్రాస్ సభ్యులు కోరారు వినతి పత్రం ఇచ్చిన వారిలో భోగాది సుబ్రహ్మణ్యేశ్వర రావు ఏఎంసి వైస్ చైర్మన్ రాజీనాల వీరబాబులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు కావాలి

### -- బీఆర్ఎస్ మండల కోఆర్డినేటర్ జూపల్లి రమణారావు



అశ్వరావుపేట ఆర్ సి/ అక్టోబర్5: రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అర్హులైన పట్టభద్రులందరూ తమ ఓటును నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ మండల కోఆర్డినేటర్ జూపల్లి రమణారావు కోరారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు రేగా కాంతారావు,అశ్వారావుపేట నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సూచనలతో మండలంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు



కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.అశ్వారావుపేట మండలంలోని ప్రతి గ్రామంలో స్థానిక నాయకులను కలిసి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ అర్హులైన పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించే కార్యక్రమాన్ని ముమ్మరం చేసినట్లు పేర్కొన్నారు. 2023 అక్టోబర్ నాటికి డిగ్రీ, డిప్లొమా పూర్తి చేసిన అర్హులైన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఓటరు నమోదు కోసం ఆధార్ కార్డు, గుర్తింపు కార్డు, డిగ్రీ మెమో తదితర అవసరమైన ధ్రువపత్రాలను అందజేస్తే దరఖాస్తులను పూర్తి చేయించి ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని పేరాయిగూడెంలో ఏలేటి పార్వతి నివాసంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పట్టభద్రుల ఓట్లను నమోదు చేయించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కోఆర్డినేటర్ జూపల్లి రమణారావు, మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, మాజీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు సంకా ప్రసాద్, మాజీ జిల్లా అధికార ప్రతినిధి యూఎస్ ప్రకాష్ రావు, ఉట్లపల్లి మాజీ సర్పంచ్ సాధు జ్యోత్స్న భాయ్, ఏలేటి పార్వతి, నారాయణ, చిప్పనపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నెత్తురుతొ నిండిన విశాఖ రోడ్డు



విశాఖపట్నం, అక్టోబర్ 5, అఖండ సూర్య : 36వ వార్డు గోడరీ గోతులు ప్రాంతంలో ఎన్నో సంవత్సరాల నుండి సాగుతున్న అక్రమ గొడ్డు మాంసం వ్యాపారం ఇటీవల అక్టోబర్ ఒకటవ తేదీన తెల్లవారుజామున కొత్త రోడ్డు నుండి పంజా జంక్షన్ రోడ్డు మొత్తం మూగజీవుల రక్తంతో నిండిన పట్టించుకోని జీవీఎంసీ అధికారులు కొమ్ము కాస్తున్న రాజకీయ నాయకులు దీని వెనకాల ఉన్నది ఎవరు అంటున్న స్థానిక ప్రజలు.

## పామర్రు ఎంపీడీవో కార్యాలయంలో బోర్ వెల్ నిర్మాణానికి శంకుస్థాపన

### నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

### పాల్గొన్న ప్రత్యేక అధికారి ఫణి దూర్జటి



పామర్రు శ్రీ వార్త న్యూస్:ఎంపీడీవో కార్యాలయంలో ఎదురవుతున్న నీటి ఎద్దడి నివారణకు శాశ్వత పరిష్కారం లభించింది. కార్యాలయ ఆవరణలో నూతనంగా నిర్మించ తలపెట్టిన బోర్ వెల్ (బోరు బావి) నిర్మాణ పనులకు ప్రత్యేక అధికారి ముదిగొండ ఫణి ధూర్జటి ఎంపీడీవో కాండ్రు జ్యోతి తో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు.గత కొంతకాలంగా కార్యాలయంలో నీటి కొరత కారణంగా సిబ్బందితో పాటు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను గుర్తించిన ప్రత్యేక అధికారి ఫణి ధూర్జటి తక్షణమే స్పందించి, తాగునీరు మరియు ఇతర అవసరాల కోసం బోరు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కాండ్రు జ్యోతి , డిప్యూటీ ఎంపీడీవో (ఈ ఓ పి ఆర్ డి )నందమూరి స్నేహలత, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ చిమట హేమ స్రవంతి, పలు గ్రామ కార్యదర్శులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. పనులను వేగంగా పూర్తి చేసి నీటి కొరతను తీర్చాలని ప్రత్యేక అధికారి ఆదేశించారు.

## డాక్టర్ మురుగన్ ఉరుసుకు ముస్లిం పెద్దలు ఆహ్వానం



పలమనేరు అక్టోబర్ 5( అఖండ సూర్య) : పలమనేరు నియోజకవర్గం లోని పెద్దపంజాణి మండలం భద్రాచలం గ్రామంలో ఉరుసు మహోత్సవ కార్యక్రమానికి పలమనేరుగంటవూరు బీసీ కాలనీకి చెందిన శ్రీ తిరుపతి గంగమ్మ గుడి చైర్మన్, స్వర్ణ నంది అవార్డు గ్రహీత డాక్టర్ మురుగన్ కు సోమవారం సాయంకాలం పెద్దపంజాణి మండలం భద్రాచలం గ్రామంలో జరుగు ఉరుసు మహోత్సవానికి ముస్లిం పెద్దలు ఆయనను ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ మురుగన్ మాట్లాడుతూ... 5 6 7 11 తేదీలలో జరుగు ఉరుసు మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరుగుతుంది. గొప్ప అన్నదాన కార్యక్రమం కూడా జరుగును. ఈ కార్యక్రమానికి కుల మతాలకు అతీతంగా తనను ఆహ్వానించిన ముస్లిం పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# రోజూ గుప్పెడు పిస్తా పప్పును స్నాక్స్‌గా తింటే ఎన్నో ఉపయోగాలు



చాలా మంది ఇష్టంగా తినే ఆరోగ్యకరమైన గింజల్లో పిస్తా పప్పు ఒకటి. వీటిలో ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు వంటి ముఖ్యమైన పోషకాలు అనేకం ఉంటాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో, ఎక్కువ సమయం ఆకలి కాకుండా చేయడంలో పిస్తా పప్పు ఎంతో సహాయపడుతుంది. రాత్రి సమయంలో స్నాక్స్ గా తినడానికి పిస్తా పప్పు చాలా చక్కగా ఉంటుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పిస్తా పప్పు తృప్తి కలిగించే ఆహారమని వీటిని తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని అయితే వీటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది కనుక వీటిని మితంగా తీసుకోవాలని నిపుణులు తెలియజేస్తున్నారు. అలాగే పిస్తా పప్పును తీసుకోవడం వల్ల కలిగే కొన్ని ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### గుండె ఆరోగ్యానికి..

పిస్తా మొక్క ఆధారిత ప్రోటీన్ కు మంచి మూలం. సుమారు 28 గ్రాముల పిస్తా పప్పులో 6 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. శాకాహారులకు పిస్తా ప్రోటీన్ కు మంచి మూలమని చెప్పవచ్చు. అలాగే వీటిలో శరీరానికి అవసరమయ్యే తొమ్మిది రకాల అమైనో ఆమ్లాలు కూడా ఉంటాయి. వీటిలో మెగ్నీషియం కూడా మంచి పరిమాణంలో ఉంటుంది. గుండె స్పందనను నియంత్రించడంలో, కండరాలకు విశ్రాంతి ఇవ్వడంలో, నరాల పనితీరును మెరుగుపరచడంలో ఇవి ఎంతో సహాయపడతాయి. అలాగే నిద్రించే ముందు వీటిని తీసుకోవడం వల్ల వీటిలో ఉండే మెగ్నీషియం కారణంగా మంచి నిద్రను సొంతం చేసుకోవచ్చు. అదే విధంగా పిస్తాను తీసుకోవడం వల్ల కండరాల నొప్పులు కూడా తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. పిస్తాలను స్కిన్నీ నట్స్ అని కూడా పిలుస్తారు. ఎందుకనగా ఇతర గింజలతో పోలిస్తే వీటిలో తక్కువ క్యాలరీలు ఉంటాయి. వాల్‌నట్స్, మకాడామియా వంటి నట్స్ తో పోలిస్తే అదే క్యాలరీలతో వీటిని ఎక్కువ పరిమాణంలో తీసుకోవచ్చు.

### బరువు తగ్గేందుకు..

పిస్తాలో ఉండే ఫైబర్ వల్ల ఎక్కువ సమయం ఆకలి అవ్వకుండా ఉంటుంది. దీంతో బరువు కూడా తగ్గవచ్చు. అలాగే రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడంలో కూడా ఇవి సహాయపడతాయి. పిస్తాలో ల్యూటిన్, జియాక్సాంతిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి వయసు పెరగడం వల్ల వచ్చే కంటి సమస్యల నుండి రక్షించడంలో దోహదపడతాయి. పిస్తాను తీసుకోవడం వల్ల హిమోగ్లోబిన్ ఉత్పత్తి పెరిగి రక్తహీనత తగ్గుతుంది. వీటిలో జింక్, విటమిన్ ఇ వంటి పోషకాలు ఉంటాయి. శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో ఇవి సహాయపడతాయి. చర్మ సంరక్షణలో కూడా పిస్తా దోహదపడుతుంది. వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మం ముడతలు పడకుండా కాపాడతాయి.

### ఎంత మోతాదులో తినాలంటే..

ఇలా అనేక రకాలుగా పిస్తా పప్పు ఆరోగ్యానికి మేలు చేస్తుందని, రాత్రి సమయంలో స్నాక్స్ గా తినడానికి ఇవి ఎంతో చక్కగా ఉంటాయని నిపుణులు తెలియజేస్తున్నారు. అయితే వీటిని రోజుకు 10 నుండి 12 పప్పుల మోతాదులో మాత్రమే తీసుకోవాలి. వీటిని అతిగా తీసుకోవడం వల్ల బరువు పెరగడం, అజీర్ణం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అలాగే ఉప్పు లేని పిస్తా పప్పులను తీసుకోవడం మంచిది. ఉప్పు ఉన్న పిస్తా పప్పు రక్తపోటు ఉన్న వారికి అంత మంచిది కాదు. అలాగే వీటిలో ఆక్సలైట్స్ ఉంటాయి కనుక మూత్రపిండాల్లో రాళ్లు ఉన్న వారు వీటిని మితంగా తీసుకోవడం మంచిది. పిస్తా పప్పును రోజు వారి ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని అనేక పోషకాలు అందుతాయని వీటిని క్రమం తప్పకుండా తీసుకునే ప్రయత్నం చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.



# కాస్త చల్లబడండి



శీతాకాలం ముగిసింది. ఎండాకాలం మొదలైంది. వాతావరణం మారినప్పుడు శరీర అంతర్గత వ్యవస్థలు బాహ్య వాతావరణానికి అనుగుణంగా మారడానికి ప్రయత్నిస్తాయి. శీతాకాలం నుంచి వేసవికి మారినప్పుడు కొందరికి ఇమ్యూనిటీ పవర్ తగ్గడంతో రోగాల బారిన పడతారు. ముఖ్యంగా జలుబు, దగ్గు, జ్వరం వస్తాయి. ఈ సమస్యల నుంచి శరీరాన్ని కాపాడుకునేందుకు మారుతున్న సీజన్‌కి తగ్గట్టు రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి ఆహారం, హైడ్రేషన్‌పై దృష్టి పెట్టాలి. వాతావరణంలో అధిక ఉష్ణోగ్రతల వల్ల వడదెబ్బ, డీహైడ్రేషన్ బారినపడతారు. వాతావరణ ఉష్ణోగ్రతలు వేగంగా పెరిగినప్పుడు శరీర రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది. అందుకే వేసవిలో ఫుడ్ పాయిజనింగ్, బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు వస్తుంటాయి. కాబట్టి ఈ కాలంలో రోగనిరోధక శక్తి పెంచుకోవడానికి కొన్ని చిటాలు పాటిస్తే సరిపోతుంది. ఉసిరి, నిమ్మ, నారింజ వంటి సిట్రస్ జాతి పండ్లు ఎక్కువగా తీసుకోవాలి. అలాగే జామపండ్లు ఎక్కువగా తినాలి. వైరస్ నుంచి బయటపడేందుకు జింక్ ఉన్న బాదం పప్పు, జీడిపప్పు, గుమ్మడి గింజలు, వాల్ నట్స్ తీసుకోవాలి. ఇక శరీర బలం కోసం పప్పులు, గుడ్లు, పనీర్ వంటి ప్రొటీన్లు అధికంగా ఉండేవాటిని ఆశ్రయించాలి. పెరుగు లేదా పులియబెట్టిన ఆహారం తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడి పొట్ట ఆరోగ్యంగా ఉంటుంది. వేసవికాలంలో చెమట ఎకువగా పడుతుంది. ఇది డీహైడ్రేషన్, తకువ రక్తపోటు, అలసట, తలనొప్పి, వడదెబ్బకు దారితీస్తుంది. ఈ సమస్యలు రాకుండా నీరు తాగడం చాలా ముఖ్యం. రోజులో కనీసం 3-4 లీటర్ల నీరు తాగాలి. కొబ్బరి నీళ్లు, నిమ్మరసం, మామిడి పన్నా, మజ్జిగ వంటి సహజ పానీయాలు తాగితే మంచి ఫలితాలు ఉంటాయి. ఖాళీ కడుపుతో చల్లని నీరు తాగితే గొంతు నొప్పి రావొచ్చు. కాబట్టి, గోరువెచ్చని నీరు తాగడం మంచిది. మీతో పాటే ఒక వాటర్ బాటిల్ ఉంచుకోండి.

# అత్యంత విషపూరితమైన గడ్డిమందు పారాక్వాట్..! ప్లీజ్ క్విట్



అత్యంత విషపూరితమైన (హై అక్యూట్ టాక్సిసిటీ) గడ్డి/కలుపు మందు పారాక్వాట్‌ను నిషేధించాలన్న డిమాండ్ ఊపందుకుంది. దీన్ని 9 పంటల్లో గడ్డి/కలుపు నివారణకు వినియోగించడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అయితే, 25 పంటల్లో దీన్ని తెలిసో తెలియకో వాడుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ మందును చల్లేటప్పుడు జాగ్రత్తలు తగిన రీతిలో తీసుకోకపోవటం వల్ల రైతులు, రైతుకూలీలు ఆ విషప్రభావానికి తీవ్రఅస్వస్థతకు గురై చనిపోతున్నారు. ఈ ప్రమాదకరమైన రసాయనం గాలి ద్వారా పీల్చినా, క్షణికావేశంలో తాగినా, దీన్ని చల్లిన నేలపై నడిచేటప్పుడు ముల్లు గుచ్చుకున్నా శరీరం విషపూరితమవుతుంది. ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, గుండె దెబ్బతింటాయి. దీని ప్రభావాన్ని అడ్డుకోవటానికి ఇప్పటి వరకు విరుగుడు చికిత్స అందుబాటులో లేదు. ఈ కారణంగా పారాక్వాట్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే నిషేధించాలన్న డిమాండ్ నానాటికీ బలపడుతోంది. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, డాక్టర్స్ ఎగెనెస్ట్ పారాక్వాట్ పాయిజన్ సంస్థలు సంయుక్తంగా హైదరాబాద్‌లో నిర్వహించిన రౌండ్‌టేబుల్‌లో పలువురు పాల్గొని నిషేధం కోసం పోరాడతామన్నారు. ఇప్పటికే ఒడిషా, కేరళ రాష్ట్రాల్లో నిషేధించారు. తెలుగు రాష్ట్రాల్లోనూ నిషేధించాల్సిన అవసరం ఉంది. పెస్టిసైడ్ యాక్షన్ నెట్‌వర్క్ ఇండియా కొన్ని సంవత్సరాల క్రితమే రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించి నిషేధించాలని కోరింది. ఈ నేపథ్యంలో అసలు పారాక్వాట్ కలుపు/గడ్డి మందు పూర్వాపరాలేమిటో తరచి చూద్దాం... పారాక్వాట్ డైక్లోరైడ్.. నాన్--సెలెక్టివ్ కాంటాక్ట్ హెర్బిసైడ్. అంటే.. ఏదో ఒక రకం కలుపు మొక్కనో లేదా ఏవో కొన్ని రకాల కలుపు మొక్కల్నో నిర్మూలించడానికి ఉద్దేశించింది కాదు. ఇది తాకిన అన్ని ఆకుపచ్చ మొక్కల కణజాలాలను చంపుతుంది లేదా దెబ్బతీస్తుంది. వేగంగా పనిచేసే రసాయనం. ఇలాంటి కలుపు మందులు పారిశ్రామిక ప్రాంతాల్లో, రోడ్ల పక్కన చెట్లు, గడ్డిని నియంత్రచడానికి.. తేయాకు, పత్తి, బంగాళాదుంపలు తదితర పంటల్లో కలుపు మొక్కలను తొలగించడానికి పయోగిస్తారు. ఇటువంటి గడ్డి మందులు మొక్కల కణ త్వచాలను నాశనం చేయడం ద్వారా, కిరణజన్య సంయోగక్రియకు అంతరాయం కలిగించడం ద్వారా ఆ మొక్కలు ఎండిపోయేలా చేస్తాయి. దీనివల్ల గంటల్లోనే మొక్కల భాగాలు వేగంగా, స్పష్టంగా ఎండిపోతాయి, వాడిపోతాయి. పారాక్వాట్‌ను గడ్డి, పెద్ద ఆకులతో కూడిన కలుపు మొక్కలను వేగంగా నాశనం చేయడానికి విస్తృతంగా ఉపయోగిస్తారు.

### 1964 నుంచి వాణిజ్యపరంగా ఉత్పత్తి

పారాక్వాట్ డైక్లోరైడ్ గడ్డి మందుకు 140 సంవత్సరాలకు పైగా చరిత్ర ఉంది. ప్రపంచంలో అత్యంత విస్తృతంగా ఉపయోగంలో ఉన్న, వివాదాస్పదమైన కలుపు మందులలో ఒకటి. 19వ శతాబ్దం చివరలో మొదటిసారిగా సంశ్లేషణ చేయబడినప్పటికీ, కలుపును చంపే దీని సామర్థ్యాన్ని 20వ శతాబ్దం మధ్యలో మాత్రమే గుర్తించారు. ఆస్ట్రియన్ రసాయన శాస్త్రవేత్తలు హ్యూగో వీడెల్, ఎం. రస్సోలు 1882లో మొదట అయోడైడ్ ఉప్పుగా సంశ్లేషణ చేశారు. 1955లో ఇంగ్లాండ్‌లోని ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఐఇఐ) శాస్త్రవేత్తలు వ్యవసాయ రసాయనంగా దాని సామర్థ్యాన్ని గుర్తించారు. 1962 నుంచి వాణిజ్య పరంగా ఉత్పత్తి చెయ్యటం ?ర?రంభమైంది. 1964 మొదట అమెరికాలో పురుగుమందుగా ఉపయోగించడానికి నమోదైంది. 1970 దశకం చివరలో మెక్సికన్ గంజాయి పొలాలపై పారాక్వాట్‌ను అమెరికా స్ప్రే చేయించింది. 1985లోజూన్‌లో వెండింగ్ మెషిన్ ద్వారా విక్రయించిన పానీయాలలో ఈ రసాయనం కలవటం ఫలితంగా కనీసం 10 మంది మరణించారు.

### 2007లో నిషేధించిన ఈయూ

అమెరికా 1978లో పారాక్వాట్‌ను అధిక విషపూరిత స్వభావం కారణంగా గుర్తించి, పరిమితంగా వాడే పురుగుమందుగా వర్గీకరించింది. 1980--90 దశకాల్లో అనేక దేశాలు దీన్ని నియంత్రించటం ప్రారంభించాయి. పారాక్వాట్ వల్ల ప్రజారోగ్యానికి తీరని హాని జరుగుతోందని స్వీడన్, తదితర ఐరోపా దేశాలు పట్టుబట్టటంతో 2007లో యూరోపియన్ యూనియన్ నిషేధించింది. ప్రస్తుతం చైనా (దేశీయ వినియోగం మాత్రమే), బ్రెజిల్, థాయిలాండ్‌తో సహా 70కి పైగా దేశాల్లో పారాక్వాట్ గడ్డి మందు వాడకాన్ని నిషేధించాయి లేదా దశలవారీగా వాడకాన్ని నిలిపివెయ్యటానికి నిర్ణయాలు తీసుకున్నాయి. అయినప్పటికీ అమెరికాతో పాటు భారత్ సహా అనేక అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఇప్పటికీ విస్తృతంగా ఉపయోగిస్తూనే ఉన్నారు.

### అమెరికాలో త్వరలో ఉత్పత్తి నిలిపివేత

పారాక్వాట్ గడ్డి మందు ప్రభావానికి గురైన వారికి పార్కిన్సన్స్ వ్యాధి వస్తోందని నమ్ముతున్నారు. దీని తయారీదారులపై ప్రస్తుతం అమెరికాలో వేలాది వ్యాజ్యాలు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది జూన్ నాటికి పారాక్వాట్ గడ్డి మందు తయారీని నిలిపివేస్తానని సింజెంట బహుళ జాతి కంపెనీ ప్రకటించినట్లు ద గార్డియన్‌లో తాజాగా కథనం ప్రచురితమైంది. ఈ నిర్ణయం ప్రజారోగ్యంలో ఒక మైలురాయి వంటిదని ఫ్లోరిడా యూనివర్సిటీలోని ఫిక్సెల్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ మైఖేల్ ఓకున్ వ్యాఖ్యానించారు. యూరప్ దేశాలు సహా అనేక దేశాలు నిషేధించినప్పటికీ అమెరికాలో సోయాబీన్స్, పత్తి, మొక్కజొన్న, ద్రాక్ష, పిస్తా, వేరుశనగ వంటి ఎన్నో పంటల్లో ఇప్పటికీ దీన్ని వాడుతూనే ఉన్నారు.

### భారత్‌లో పరిస్థితులు



భారతదేశంలో పారాక్వాట్ డైక్లోరైడ్ వాడకాన్ని నిషేధించాలన్న డిమాండ్ ప్రబలంగా ఉంది. దీన్ని ఉపయోగించడానికి జాతీయ స్థాయిలో అనుమతి ఉంది. అయినప్పటికీ.. దీని అత్యధిక విషపూరిత స్వభావం, దీన్ని తాగటం ద్వారా ఆత్మహత్య చేసుకునే వారి సంఖ్య పెరుగుతుండటంతో ఒడిషా, కేరళ వంటి రాష్ట్రాలు నిషేధించాయి. ఒడిశా రాష్ట్రంలో ?రాక్వాట్ అమ్మకం, పంపిణీ, వాడకంపై నిషేధం కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం 2023 చివరిలో నిషేధించింది. ప్రతి ఆరు నెలలకోసారి నిషేధాన్ని పొడిగిస్తోంది. కేరళ గతంలో నిషేధాన్ని అమలు చేసింది. కానీ, పురుగుమందుల తయారీదారులు చట్టబద్ధంగా సవాలు చేసిన తర్వాత 2022లో దాన్ని రద్దు చేసింది. ఈ నేపథ్యంలో తెలంగాణ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. పారాక్వాట్ విష ప్రభావంతో వందలాది మంది మరణిస్తున్నందున దీన్ని నిషేధించాలని పిటిషనర్లు కోరుతున్నారు. కలుపు మందుపై మీ వైఖరేమిటో వివరించమని హైకోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది.

### 9 పంటలకే అనుమతి

పారాక్వాట్ కలుపు మందును టీ, కాఫీ, పత్తితో సహా తొమ్మిది నిర్దిష్ట పంటలపై మాత్రమే ఉపయోగించడానికి కేంద్ర క్రిమిసంహారకాల బోర్డు రిజిస్ట్రేషన్ కమిటీ అనుమతించింది. అయితే, దేశంలో 25 రకాల పంటలపై ఉపయోగించబడుతున్నట్లు పెస్టిసైడ్ యాక్షన్ నెట్‌వర్క్ ఇండియా సర్వే నివేదికలు సూచిస్తున్నాయి. ఇలా వాడటం భారతీయ క్రిమిసంహారకాల చట్టాన్ని ఉల్లంఘించటమే. భారత దేశంలో 1,500 కంటే ఎక్కువ తయారీ యూనిట్లు పారాక్వాట్‌ను ఉత్పత్తి చేయడానికి లైసెన్స్ పొందగా, వీటిలో 35 ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయి. ప్రభుత్వం నియమించిన అనుపమ్ వర్మ కమిటీ 2015లో పారాక్వాట్‌ను సమీక్షించి, 'కఠినమైన పరిమితులు', మెరుగైన ప్యాకేజింగ్ పద్ధతులు పాటిస్తూ వినియోగాన్ని కొనసాగించడానికి అనుమతించింది. అయితే ఈ చర్యలు సమర్థంగా అమలు కావటం లేదని నిపుణులు వాదిస్తున్నారు.

### సైనైడ్ కన్నా ప్రమాదకరం

వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు పారాక్వాట్‌ను 'సైనైడ్ కంటే ప్రమాదకరమైనది' అని అభివర్ణిస్తున్నారు. ఎందుకంటే దీనికి విరుగుడు లేదు. అందువల్ల పొలాల్లో దీన్ని పిచికారీ చేసే క్రమంలో దాని విషప్రభావానికి గురైన వారు లేదా దీన్ని క్షణికావేశంలో తీసుకున్న వారికి చికిత్స చేసి రక్షించటం కష్టసాధ్యమైంది. దీంతో మరణాలు రేటు పెరుగుతోంది. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వంటి వైద్య సంఘాలు దీన్ని వెంటనే పూర్తిగా నిషేధించాలని డిమాండ్ చేస్తున్నాయి.

### దేశవ్యాప్తంగా నిషేధించాలి

పారాక్వాట్ వంటి అత్యంత విషతుల్యమైన వ్యవసాయ రసాయనాల వాడాకాన్ని వదిలించుకోవడానికి, వాటి వల్ల కలిగే హానిని నిలువరించటానికి పనిచేస్తున్నాం. క్లోర్‌పైరిఫోస్, పురుగుమందులు, అలాగే అట్రాజిన్, పారాక్వాట్ డైక్లోరైడ్ కలుపు మందులపై అధ్యయనం చేశాం. పారాక్వాట్‌ను 9 పంటల్లో వాడటానికి ప్రభుత్వ అనుమతి ఉంటే 25 పంటల్లో వాడుతున్నట్లు మా అధ్యయనంలో తేలింది. దీన్ని వాడే క్రమంలో చాలా మంది దీని విషప్రభావానికి గురై ప్రాణాలు కోల్పోతున్నారు. దీన్ని క్షణికావేశంలో తాగి ఆత్మహత్యల పాలవుతున్న రైతులు, రైతు కూలీల సంఖ్య కూడా చాలా ఎక్కువగా ఉంది. ప్రాథమికంగా ప్రాణాలను చంపడానికి రూపొందించబడిన పురుగుమందుల దీర్ఘకాలిక పరిణామాలను రైతులు, వినియోగదారులు అర్థం చేసుకోవాలి. పురుగుమందుల హానికరమైన ప్రభావాలపై శాస్త్రవేత్తలు మరింత పరిశోధన చేయాలి. విధాన నిర్ణేతలు కూడా తమ అవగాహనను పెంచుకోవాలి. రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి ఈ విష రసాయనాలను నియంత్రించడంపై దృష్టి పెట్టాలి. వాతావరణ మార్పుకు ప్రధాన కారకాల్లో విధ్వంసక పురుగుమందులు కూడా ఉన్నాయి. అత్యంత విషతుల్యమైన పారాక్వాట్ గడ్డి మందును దేశవ్యాప్తంగా నిషేధించాలి.

# ఫిట్స్‌కి సర్జరీ అవసరమా?

## పిల్లల పెంపకం

మా బాబుకి రెండో సంవత్సరంలో ఫిట్స్ మొదలయ్యాయి. అప్పటి నుంచి తరచుగా వస్తున్నాయి. నాలుగేళ్లు రకరకాల మందులు వాడాము. మొదట్లో మందులకు ఈ ఫిట్స్ కంట్రోల్ అయ్యాయి. కొంతకాలానికి మళ్లీ తీవ్రం అయ్యాయి. మళ్లీ డాక్టర్‌కి చూపించాం. మందులు స్టార్ట్ చేశాం. ఆరు నెలల పాటు ఫిట్స్ రావడం ఆగిపోయింది. నాలుగు నెలల నుంచి మళ్లీ వస్తున్నాయి. ఈఈజీ, ఎంఆర్ఐ చేయించాం. మందులు ఇచ్చారు. ఈ మందులు వాడిన తర్వాత అపెలెప్సీ సర్జరీ చేయాల్సిన అవసరం ఉంటుందని చెప్పారు. మరికొన్ని టెస్టులు కూడా చేయాల్సి ఉంటుందన్నారు. వాటిని బట్టి సర్జరీ ఎలా చేయాలనేది నిర్ణయమవుతుందని డాక్టర్ చెప్పారు. ఒక వయసు తర్వాత ఈ మూర్ఛ వ్యాధి పోతుందని కుటుంబ సభ్యులు చెప్పారు. దీని కోసం సర్జరీ అవసరమా?



ప్రత్యామ్నాయం లేదా? ఫిట్స్ (మూర్ఛ వ్యాధి) అరుదుగా వస్తుంది. జ్వరం ఎక్కువగా వచ్చినప్పుడు పిల్లలకు ఫిట్స్ వస్తాయి. ఇవి మూడు నుంచి అయిదు సంవత్సరాల వయసులో వాటంతటవే తగ్గిపోతాయి. కానీ, కొందరిలో పుట్టినప్పటి నుంచి తరచుగా ఫిట్స్ రావడం చూస్తుంటాం. వీటిని అపెలెప్సీ అంటారు. ఈఈజీ, ఎంఆర్ఐ పరీక్షలు సాధారణంగా చేస్తారు. జన్యు లోపాలు, ఇన్ఫెక్షన్లు, మెదడు నిర్మాణంలో లోపాలు, మెదడులో ట్యూమర్లు పెరగడం, మెదడులో రక్తస్రావం కావడం వల్ల ఫిట్స్ వస్తాయి. కొంతమంది పిల్లల్లో ఈ మూర్ఛ వ్యాధి మందులకు తగ్గిపోతుంది. డాక్టర్లు ఈఈజీ పరీక్ష చేసిన తర్వాత ఎప్పుడు మందులు ఆపాలో చెబుతారు. కానీ 20 నుంచి 30 శాతం మంది పిల్లల్లో మందులు వాడినా ఫిట్స్ కంట్రోల్ కావు. దీనిని 'డ్రగ్ రిఫ్రాక్టరీ ఎపెలెప్సీ' అంటారు. ఇలాంటి పిల్లలను లాంగ్ టర్మ్ మానిటరింగ్ చేయాల్సి రావొచ్చు. రెండు, మూడు రోజులపాటు నిరంతరం ఈఈజీ తీస్తాం. దీని ద్వారా ఫిట్స్ ఎప్పుడు, ఏ భాగంలో మొదలవుతున్నాయి? ఎలాంటి ఫిట్స్ వస్తున్నయో గుర్తిస్తాం. దాని తర్వాత ఎంఆర్ఐ, అవసరమైన ఇతర పరీక్షలు కూడా చేయిస్తాం.ఈ అన్ని పరీక్షల ఆధారంగా ఫిట్స్ మెదడులో ఏ భాగం నుంచి వస్తున్నాయో నిర్ధారణ అవుతుంది. అలాగే మెదడులో ఫిట్స్ మొదలయ్యే భాగంలో ఉన్న సమస్య కూడా అర్థమవుతుంది. ఆ తర్వాత.. మెదడు నిర్మాణంలో లోపాలు ఉంటే సరిచేస్తారు. మెదడులో సమస్యకు కారణమైన భాగాన్ని తొలగిస్తారు. అప్పుడు ఫిట్స్‌ని తగ్గించవచ్చు. ఎక్కడ సమస్య ఉందో తెలిసినప్పుడు మెదడుకు శస్త్ర చికిత్స చేస్తాం. కానీ కొందరిలో ఎక్కడ సమస్య ఉందో కచ్చితంగా తేలదు. అప్పుడు రకరకాల న్యూరో మాడ్యులేషన్ చికిత్సలు చేయాల్సిన అవసరం పడుతుంది. వగల్ నెర్వ్ మాడ్యులేషన్, డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ వంటి చికిత్సలతో ఫిట్స్‌ని నివారించడానికి, ఉపశమనం కలిగించడానికి అవకాశం ఉంది. మీ బాబుకు ఉన్న సమస్యకు కారణం ఆధారంగా చికిత్స చేస్తారు. లక్షణాల ఆధారంగా చికిత్స చేయరు. అధిక జ్వరం వచ్చినప్పుడు పిల్లల్లో ఫిట్స్ కామన్‌గానే వస్తాయి. అన్నీ ఒకే రకమైనవి కావు. వాటి కారణాలు కూడా వేర్వేరుగా ఉంటాయి. కాబట్టి కొందరికి వెంటనే తగ్గదు. చికిత్స దీర్ఘకాలం చేయాల్సి రావొచ్చు. కొందరికి ఆపరేషన్ అవసరం పడొచ్చు. మీ బాబుకి డాక్టర్లు చెప్పిన పరీక్షలన్నీ చేయించండి. ఏది అవసరమో డాక్టర్లు చెబితే అదే చికిత్స చేయించండి. బంధువులు, ఇతరులు చెప్పినట్టు వాళ్లకు తెలిసిన పిల్లలకు జరిగిన చికిత్స మీ బాబుకి సరిపోకపోవచ్చు.

## రాజ్యసభ ఎన్నికలు.. కేంద్ర మంత్రులకు బీజేపీ బిగ్ షాక్!



లక్నో: సిట్టింగ్ రాజ్యసభ సభ్యులకు బీజేపీ బిగ్ షాకిచ్చింది. ఉత్తరప్రదేశ్ రాజ్యసభ ఎన్నికలకు సంబంధించి బీజేపీ ఎనిమిది మంది అభ్యర్థులతో కూడిన జాబితాను విడుదల చేసింది. అక్టోబర్ 16న జరగనున్న ఈ ఎన్నికల కోసం ప్రకటించిన జాబితాలో కేంద్ర మంత్రులు హర్దీప్ సింగ్ పూరి, బన్వారీలాల్ వర్మ (బీఎల్ వర్మ)లతో పాటు పలువురు సిట్టింగ్ సభ్యులను పక్కన పెట్టింది. మొత్తంగా ఏడుగురు సిట్టింగ్ రాజ్యసభ సభ్యులను పక్కన పెట్టి కొత్త వారికి హైకమాండ్ అవకాశం కల్పించింది. ఈ జాబితా ప్రకారం.. ధర్మపాల్ సింగ్, రాధాకాంత్ ఓజా, ప్రకాష్ పాల్, విద్యాసాగర్ సోంకర్, గోపి కృష్ణ పాండే, ప్రియాంక సింగ్ రావత్, రామ్ ప్రతాప్ సింగ్ చౌహాన్, శృతి గంగ్వార్‌లకు బీజేపీ స్థానం కల్పించింది. ఇప్పటివరకు రాజ్యసభ సభ్యులుగా కొనసాగుతున్న హర్దీప్ సింగ్ పూరి, బన్వారీలాల్ వర్మతో పాటు అరుణ్ సింగ్, సీమా ద్వివేదీ, నీరజ్ శేఖర్, బ్రిజ్‌లాల్, గీతా షాక్యాలకు మొండి చేయి చూపించింది. రానున్న 2027 అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బీజేపీ ఈ అభ్యర్థుల ఎంపికలో కుల ప్రాతినిధ్యం, సంస్థాగత అనుభవానికి సమ ప్రాధాన్యం ఇచ్చింది. ముగ్గురు ఓబీసీలు, ఇద్దరు ఎస్సీలు, ముగ్గురు అప్పర్ క్యాస్ట్ అభ్యర్థులతో పాటు ఇద్దరు మహిళలకు స్థానం కల్పించింది. మహిళా అభ్యర్థులలో బారాబంకీ మాజీ ఎంపీ ప్రియాంక సింగ్ రావత్ ఒకరు కాగా, మరొకరు జార్ఖండ్ గవర్నర్ సంతోష్ గంగ్వార్ కుమార్తె శృతి గంగ్వార్ ఉన్నారు. తూర్పు ఉత్తరప్రదేశ్‌కు చెందిన దళిత నాయకుడు విద్యాసాగర్ సోంకర్ గతంలో లోక్‌సభ ఎంపీగా, ఎమ్మెల్సీగా, అలాగే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సేవలందించారు. అలాగే సంస్థాగత అనుభవం ఉన్న ప్రకాష్ పాల్ (కాన్పూర్–బుందేల్‌ఖండ్ ప్రాంతీయ మాజీ లీడర్), రామ్ ప్రతాప్ సింగ్ చౌహాన్ (పశ్చిమ యూపీ బాధ్యతలు నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి)లకు కూడా అధిష్టానం అవకాశం కల్పించింది. ఉత్తరప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో తాము పోటీ చేస్తున్న స్థానాలను కైవసం చేసుకుంటామని బీజేపీ ధీమా వ్యక్తం చేస్తుండగా, మిగతా స్థానాలపై సమాజ్‌వాది పార్టీ (ఎస్పీ) కూడా గట్టి పట్టు సాధించాలని వ్యూహాలు రచిస్తోంది.

## వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో 'స్థితప్రజ్ఞుడు' పుస్తకావిష్కరణ



తాడేపల్లి: వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో 'స్థితప్రజ్ఞుడు' పుస్తకావిష్కరణ వేడుక ఘనంగా జరిగింది. పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాజకీయ ప్రయాణం, ఆయన ఎదుర్కొన్న సవాళ్లను ఆధారంగా చేసుకుని సీనియర్ రచయిత కొత్తపల్లి శ్రీనివాస వర్మ ఈ పుస్తకాన్ని రూపొందించారు. ఈ పుస్తకాన్ని వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడారు. 'స్థితప్రజ్ఞుడు' పేరుతో వైఎస్ జగన్ రాజకీయ ప్రయాణాన్ని పుస్తక రూపంలో తీసుకురావడం ఎంతో అభినందనీయం. రాజకీయ నాయకుడిగా ఆయన ఎదుర్కొన్న క్లిష్ట పరిస్థితులు, తీసుకున్న సాహసోపేత నిర్ణయాలు, ప్రజలతో ఏర్పరచుకున్న విడదీయరాని అనుబంధాన్ని భావితరాలకు అందించేందుకు ఈ పుస్తకం దోహదపడుతుంది. రాజకీయ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు, సవాళ్లు ఎదురైనప్పటికీ, వాటన్నింటిని ఎదుర్కొంటూ వైఎస్ జగన్ స్థిర చిత్తంతో ముందుకు సాగిన తీరు అద్భుతం. ఆయన రాజకీయ ప్రస్థానంలోని ముఖ్య ఘట్టాలను ఒకేచోట చేర్చి పాఠకులకు అందించిన రచయిత ప్రయత్నం ప్రశంసనీయమని సజ్జల కొనియాడారు.

## ముద్రగడ అంత్యక్రియల వివాదం.. అంబటి రాంబాబుపై కేసు



విజయవాడ: దివంగత కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం అంత్యక్రియల వివాదం రాజకీయంగా కలకలం రేపుతోంది. ఈ ఘటనకు సంబంధించి మాజీ మంత్రి అంబటి రాంబాబుపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నెల 8వ తేదీన కిర్లంపూడి పోలీస్ స్టేషన్‌కు వచ్చి విచారణకు హాజరుకావాలని ఆయనకు నోటీసులు జారీ చేశారు. ముద్రగడ పద్మనాభం అంత్యక్రియల సమయంలో కుటుంబ సభ్యులు అధికార లాంఛనాలు వద్దని ముందే స్పష్టం చేశారు. అయినప్పటికీ, పోలీసులు నిబంధనల పేరుతో అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించేందుకు అత్యుత్సాహం ప్రదర్శించారు. పోలీసుల తీరును మాజీ మంత్రి అంబటి రాంబాబుతో పాటు ముద్రగడ అనుచరులు తీవ్రంగా వ్యతిరేకించి, వారి ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగించారనే అభియోగంపై అంబటి రాంబాబుతో పాటు మరికొందరు అనుచరులపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రామప్ప సమీపంలో ఓపెన్‌కాస్ట్.. ఆపకుంటే ఉద్యమమే



ములుగు: ప్రఖ్యాత దేవాలయం రామప్పకు సమీపంలో ఓపెన్ కాస్ట్ గని ఏర్పాటు చేయడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయం పరిసరాల్లో బొగ్గుగని ప్రతిపాదన వెంటనే వెనక్కు తీసుకోవాలన్నారు. లేకపోతే రామప్ప వారసత్వ సంపదకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందన్నారు. ఒకవేళ ప్రభుత్వం ఈ మాటలు పట్టించుకోకుండా ఆలయానికి హాని చేసే ప్రయత్నాలు చేస్తే పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని కేటీఆర్ ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు. కాగా ములుగు జిల్లా, వెంకటాపూర్ గ్రామ పరిధిలో ఓపెన్ కాస్ట్‌ఏర్పాటు చేయడానికి సింగరేణి సంస్థ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ గని ద్వారా దాదాపు 300 మీటర్ల లోతు వరకు తవ్వకాలు జరపాలని నిర్ణయించారు. దీనివల్ల రామప్ప దేవాలయం ప్రత్యేకమైన 'శాండ్‌బాక్స్' (ఇసుక) ఫౌండేషన్‌కు, రామప్ప చెరువు నీటి నిల్వలకు తీవ్ర ముప్పు వాటిల్లుతుందని నిపుణులు, కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. సుమారు 5 కిలోమీటర్ల దిగువన ఉండే ఈ మైనింగ్ కారణంగా భూగర్భ జలాల ప్రవాహం మారి, చెరువు నుంచి నీరు కారే ప్రమాదం ఉందని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా నివేదికలు హెచ్చరించాయి. ఈ ప్రాజెక్ట్‌ను నిలిపివేయాలని కోరుతూ కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ సభ్యులు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. అలాగే స్థానిక గ్రామాల ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో దీనిపై కేటీఆర్ స్పందించారు.

# 'ప్రాంప్ట్'లు ఉడకవ్!



చలం 'మైదానం' రాశాడు. 'బ్రాహ్మణీకం' రాశాడు. 'దైవమిచ్చిన భార్య' రాశాడు. పట్టని పాఠకులకు ఎలాగూ పట్టని ఎన్నో ఉత్తమోత్తమమైన రచనలు చేశాడు. ఆయన పుస్తకా లన్నీ ఫలానా ఏఐ సంస్థవారు ఏ ఆదివారం పూటో అబిడ్స్ సెకండ్ హ్యాండ్ పుస్తకాల కొట్లలోనో గాలించి, వాటన్నింటినీ హైస్పీడ్ స్కాన్ చేసి ఆనెక ఆ కాగితాలన్నింటినీ కుప్పబోసి కాల్చేశారనుకోండి. ఆ తర్వాత ఏం జరుగుతుందో మీకేమైనా తెలుసా? రావిశాస్త్రి గారున్నారు. పేదల నడ్డి మీద దుడ్డుకర్రలతో బాదే రక్కసి పెద్దల మీద, వాళ్లకు సపోర్టుగా దిగే ఖాకీవాలాల మీద, లూప్‌హోల్స్ అందించే నల్లకోటు కన్నింగ్ కోవిదుల మీద ఎన్నో చురకలు వేశాడు. చెమ్డాలు లెక్కదీశాడు. అట్టి రావిశాస్త్రి సమగ్ర రచనలన్నింటినీ పేజీ పేజీన పీల్చుకుని, నమిలి, అరాయించుకుని ఏఐగారు బ్రేవ్‌మని తేన్చారనుకోండి. ఆనెక ఏం జరుగుతుందో తెలుసా? విశ్వనాథ రాసిన వేయి రచనలు, బీనాదేవి బహుముఖీన కథలు, మధురాంతకం కథా మురబ్బాలు, అల్లం రాజయ్య పిడికెలెత్తిన పాత్రలు... ఇవన్నీ ఏఐ ఒంట పట్టించు కుంటే జరిగే వింత ఏమిటంటే రేప్పొద్దున ఏ ఇన్‌స్టా రచయితో 'రాజేశ్వరి పశ్చాత్తాపం' అనే నవల చలం శైలిలో రాయి అంటే రాస్తుంది. మరే రీల్స్ రైటరో 'రావిశాస్త్రి యాసలో సారా కాంట్రాక్టర్ల మానవత్వానికి దీపం పట్టు' అంటే ఒక రచన నుదువుతుంది. చాసోలా, చండీదాస్‌లా, బుచ్చిబాబులా రాయమని అడగ్గానే క్షణాల్లో వారి శైలిలోనే అక్షరాలను పరుస్తుంది. ఏఐ కిచెన్‌లో పోపు తగిలించుకునే ఫాస్ట్‌ఫుడ్ ఇది. ప్లేట్ మీద మన పేరు తగిలించుకుని మార్కెట్లోకి వరదలా వదలొచ్చు. బుర్రను వాడలేని, ఒరిజినల్‌గా రాయలేనివారు హోషియారీగా ప్రాంప్ట్ ఇవ్వడం నేర్చుకుని రచయితలుగా చలామణి అయిపోవచ్చు. ఇక పాఠకుల విషయానికి వస్తే బావి తెలియని వారికి కుళాయిలో వచ్చేవే నీరైనట్టు ఈ నకళ్లే ఒరిజినల్స్ అనుకునే ఖర్మ పట్టొచ్చు. ఇదొక నష్టమా? ఇంకా ఉంది... ఒక మనిషి ఏదో మేర బుర్ర కలిగి ఉండటమే గొప్ప. షేక్స్‌పియర్ బుర్ర, సోమర్‌సెట్‌మామ్ బుర్ర, హెమింగ్వే బుర్ర... ఇవి తోడొస్తే? యద్దనపూడి, యండమూరి, మల్లాది బుర్రలను మిక్సీలో వేసి భేషైన బుర్రను ఇస్తాం అని చెప్తే? కొమ్మూరి సాంబశివరావు, టెంపోరావు, మధుబాబుల కాంబినేషన్ బుర్ర రెడీగా ఉందంటే? ప్రస్తుత ఉచిత ఏఐ టూల్స్‌తోనే బోలెడంత కాపీ రచనలు చేసేస్తున్నారు మనవాళ్లు. ఇక 'క్లాసిక్ రచయితల రచనలను అరాయించుకున్నప్రీమియం ఏఐ టూల్‌ను ఇస్తాం... మీ ప్రాంప్ట్‌కు బ్రహ్మాండమైన రచన సరఫరాచేస్తాం... నెలకు 20 డాలర్లు' అనంటే కొనేవాళ్లు కొల్ల. కానీ ఒరిజినల్ రైటర్స్‌కు పైసా పోదు. ఏఐ కంపెనీకే పోతుంది. ఏఐ వద్ద ఏమీ లేదు. దానికి డేటా కావాలి. మేధో డేటా. బుర్రున్న డేటా. హృదయ మున్న డేటా. స్పందన ఉన్న డేటా. అది సాహిత్యం. గురజాడ నుంచి కేశవరెడ్డి వరకు ఉత్తమ రచయితల రచనలు ఫీడ్ అయ్యేకొద్దీ అది తర్ఫీదు అవుతూ ఉంటుంది. ఆ తర్ఫీదుతో తన మీద ఆధారపడే పరాన్నభుక్కు రచయితల ముఖాన కొన్ని పాప్‌కార్న్ పడేస్తుంటుంది. దానికి తెలుసు.... తన రచనలో నిజమైన గుండె మంట, లెంప పగుల గొట్టే వ్యంగ్యం, కనుచివర దాటని శోకం ఉండవని... ఉండలేవని. అందుకే అది తన వద్దకు రమ్మనదు. వచ్చినవారిని ఖాళీ చేతులతో పంపదు. ఇప్పుడేం చేయాలి? రచయితలు, పాఠకులు సమష్టిగా ఈ దశను ఎదుర్కొనాలి. రచయితలు ఏఐకి ఇంకా అందని జీవితాన్ని, ఏఐ పంటి కింద ఇప్పటికీ నలగని భాషలో రాయాలి. ఏఐతో కలిసి రాస్తున్న రచయితల బోలు రచనలను బద్దలు కొట్టే జీవనసాంద్రతలను రాయాలి. మనిషి కంటికీ చేతికీ మాత్రమే చిక్కే బతుకు చిత్తరువును చూపాలి. అంతేనా? పుస్తకం వేశాక All rights reserved, No part of this book may be used for training AI models అని స్పష్టంగా రాయాలి. ఇక పాఠకులు స్క్రీన్ మీద కాకుండా చేతిలో పట్టుకునే పుస్తకాన్ని మాత్రమే చదవాలి. రీడర్స్ గ్రూపులుగా ఏర్పడి మంచి పుస్తకాల ఆనవాలు పట్టి అక్కున చేర్చుకోవాలి. ఏ.ఐ.వి శతకోటి ఉపాయాలు. మనిషివి అనంతకోటి సృజనలు. ఏఐ...నీ ప్రాంప్ట్‌లు ఉడకవ్.

# ఎండ-ఎకానమీ

**ఆర్థికంగా వెనుకబడిన రాష్ట్రాలే ఎండ భారాన్ని ఎక్కువగా మోస్తున్నాయనేది ఇక్కడ కనిపించే లోతైన అసమానత.**



ప్రపంచంలోని అత్యంత వేడిగా ఉన్న 50 నగరాల్లో 26 భారత్‌లోనే ఉన్నాయని క్లైమేట్ సెంట్రల్ అధ్యయనం వెల్లడించింది. మే 21న దేశ విద్యుత్ డిమాండ్ 270.82 గిగావాట్లకు చేరి కొత్త రికార్డు నెలకొల్పింది. ఇవి కేవలం వాతావరణ గణాంకాలు మాత్రమే కాదు... నిర్మాణ కార్మికులు, వ్యవసాయ కూలీలు, డెలివరీ రైడర్లు, ఆటో డ్రైవర్లు, వీధి వ్యాపారులు, పారిశుద్ధ్య కార్మికులు వంటి కోట్లాది మంది జీవనోపాధిపై ప్రత్యక్ష ప్రభావం చూపే ఆర్థిక సంకేతాలు. ఇంతకాలం ఎండ తీవ్రతను వాతావరణ శాఖ హెచ్చరికగా, ఆరోగ్య శాఖ సమస్యగానే చూశాం. అంతర్జాతీయ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) దృష్టిలో మాత్రం ఇది ఆర్థిక వ్యవస్థను కుదిపేసే అంశం. భారత శ్రామిక శక్తిలో సుమారు 75 శాతం మంది... వేడి ప్రభావానికి గురయ్యే వృత్తుల్లోనే ఉన్నారు. 2030 నాటికి ఉత్పాదకత తగ్గుదల కారణంగా 3.4 కోట్ల ఉద్యోగాలకు సమానమైన శ్రామిక సామర్థ్యం కోల్పోవచ్చని ఐఎల్ఓ అంచనా వేస్తోంది. ప్రపంచ బ్యాంకు మాత్రం భారత జీడీపీలో 4.5 శాతం (సుమారు 150--250 బిలియన్ డాలర్లు) 2030 నాటికి ప్రమాదంలో పడొచ్చని హెచ్చరిస్తోంది. తీవ్రమైన వేసవి రోజుల్లో అసంఘటిత కార్మికులు తమ ఆదాయంలో 40 శాతం వరకు కోల్పోతున్నారు. బహిరంగ ప్రదేశాల్లో పనిచేసే కార్మికులు ఏటా 24 పని దినాలను కోల్పో తున్నారు. ఇది ఒక్కసారి జరిగిపోయేది కాదు. ప్రతి ఏటా పునరావృతమయ్యే, నిశ్శబ్దంగా పేదరికాన్ని మరింత లోతు చేసే ప్రక్రియ. దేశంలో ఒక్క తీవ్రమైన ఎండ రోజునే సుమారు 3,400 అదనపు మరణాలు సంభ విస్తున్నాయని 2026 అధ్యయనం అంచనా వేసింది. ఉత్తర్‌ప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్ -- ఈ అయిదు రాష్ట్రాల్లో దేశ జనాభాలో 43 శాతం ఉండగా, వడగాల్పు మరణాల్లో 60 శాతానికి పైగా ఇక్కడే నమోదవుతున్నాయి. ఆర్థికంగా వెనుకబడిన రాష్ట్రాలే ఎండ భారాన్ని ఎక్కువగా మోస్తున్నాయనేది ఇక్కడ కనిపించే లోతైన అసమానత. తెలంగాణ ప్రభుత్వం వడగాల్పును 'రాష్ట్ర ప్రత్యేక విపత్తు'గా ప్రకటించి మృతుల కుటుంబాలకు పరిహారాన్ని రూ. 50 వేల నుంచి రూ. 4 లక్షలకు పెంచింది. తెలంగాణ కార్మిక సంఘాల ప్రకారం... ప్రభుత్వ ప్రణాళికలు, పథకాలు స్థానిక భాషల్లో కార్మికులకు చేరడం లేదు. నిర్మాణ కార్మికులు, వీధి వ్యాపారులు ఇప్పటికీ తగిన రక్షణ లేకుండానే పనిచేస్తున్నారు. ఆహార పంపిణీ కార్మికులు, ద్విచక్ర వాహన రైడర్ల ఆదాయం రోడ్డుపై గడిపే గంటలపైనే ఆధారపడి ఉంటుంది. వీరికి కనీస వేతన హామీ లేదు, సామాజిక భద్రతా రక్షణ ఇంకా పరిమితంగానే ఉంది.3

### ఒక విధాన ప్రశ్న

పరిష్కారం 'నీళ్లు తాగండి, నీడలో ఉండండి' అనే హెచ్చరికలకే పరిమితం కాకూడదు. ఇది శ్రామిక విధానానికి సంబంధించిన ప్రశ్న. మధ్యాహ్నం 12--3 గంటల మధ్య బహిరంగ నిర్మాణ పనులను నిషేధించే చట్టం-- ఖతార్, యూఏఈ వంటి దేశాలు అమలు చేస్తున్నాయి. భారత్‌లోనూ తీసుకురావాలి. ప్రతి నిర్మాణ సైట్‌లో నీడ, తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను తప్పనిసరి చేయాలి. 45 డిగ్రీలు దాటిన రోజుల్లో కార్మికుల ఆదాయ నష్టానికి ప్రభుత్వమే బీమా లేదా పరిహార యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలతో సమన్వయంతో ఎండ తీవ్రతను వాతావరణ హెచ్చరికగా మాత్రమే కాకుండా, జాతీయ ఆర్థిక ప్రణాళికలో కీలక ప్రమాద అంశంగా పరిగణించడం అత్యవసరం. థర్మామీటర్‌లో వేడి పెరిగిన కొద్దీ పేదరికం పెరుగుతోంది. ఈ ఎండ నిశ్శబ్దంగా భారత్ ఆర్థిక పునాదిని కరిగిస్తోంది. ప్రతి సంవత్సరం పునరావృతమయ్యే ఈ సంక్షోభాన్ని ఇక వాతావరణ వార్తగా కాకుండా, జాతీయ ప్రాధాన్యతగా గుర్తించాల్సిన సమయం ఆసన్నమైంది.

# ఫ్లైదుబాయ్ ఘటన.. ఇజ్రాయెల్ మంత్రికి బిగ్ షాక్!






ఫ్లైదుబాయ్ విమానం కూల్చే కుట్ర.. ఇజ్రాయెల్‌లో రాజకీయ దుమారం రేపింది. దుబాయ్ నుంచి టెల్‌అవీవ్ వెళ్తున్న ఫ్లైదుబాయ్ విమానాన్ని కూల్చేందుకు ఒమన్‌కు చెందిన కో-పైలట్ ప్రయత్నించిన ఘటన ఇప్పుడు ఇజ్రాయెల్ ప్రభుత్వాన్ని ఇరకాటంలోకి నెట్టింది. విమాన భద్రతా తనిఖీల్లో లోపాలు బయటపడటంతో.. రవాణా మంత్రి మిరి రెగెవ్ రాజీనామా చేయాలని ప్రతిపక్ష నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై ఇజ్రాయెల్‌లోని భద్రతా సంస్థలు, ప్రభుత్వ విభాగాల మధ్య బాధ్యతలపై కూడా తీవ్ర చర్చ మొదలైంది. విదేశీ విమానాలు, వాటి సిబ్బందికి సంబంధించిన భద్రతా తనిఖీల్లో రవాణా మంత్రిత్వ శాఖ తగిన చర్యలు తీసుకోవడం లేదని కొన్నేళ్లుగా హెచ్చరికలు వచ్చినట్లు స్థానిక మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. 2024లో వచ్చిన స్టేట్ కంట్రోలర్ నివేదికలోనూ మంత్రిత్వ శాఖ తన బాధ్యతలను పూర్తిగా నిర్వర్తించడం లేదని పేర్కొన్నట్లు సమాచారం.

### బాధ్యత ఎవరిది?

2021లో ఇజ్రాయెల్ భద్రతా కేబినెట్ విదేశీ విమానాల భద్రతకు సంబంధించిన కొన్ని బాధ్యతలను షిన్ బెట్ నుంచి పౌర విమానయాన అథారిటీకి బదిలీ చేసింది. అనంతరం 2024లో విదేశీ వాణిజ్య విమానాల భద్రతా వ్యవస్థపై సమీక్షకు నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అయితే ఈ ప్రక్రియ ఏడాది పాటు కొనసాగినప్పటికీ.. విదేశీ విమానాల భద్రతా బాధ్యతను రవాణా మంత్రిత్వ శాఖే చేపట్టాలని నిర్ణయించినట్లు నివేదికలు చెబుతున్నాయి. మరోవైపు.. తమ శాఖపై వచ్చిన ఆరోపణలను మిరి రెగెవ్ ఖండించారు. విదేశీ పైలట్ల నేపథ్యాన్ని తన మంత్రిత్వ శాఖ తనిఖీ చేసే సామర్థ్యం లేదని ఆమె స్పష్టం చేశారు. పైలట్లను గుర్తించడం, ముప్పు స్థాయిని అంచనా వేయడం భద్రతా సంస్థల బాధ్యత అని పేర్కొన్నారు. అయితే ప్రతిపక్ష నేతలు మాత్రం సివిల్ ఏవియేషన్ అథారిటీ తన మంత్రిత్వ శాఖ ఆధీనంలోనే ఉందని, అందువల్ల భద్రతా వైఫల్యానికి ఆమె బాధ్యత వహించాలని అంటున్నారు.

### ఎన్నికల వేళ షాక్..

ఎన్నికల ముందు రాజకీయ వేడి.. అక్టోబర్ 27న ఇజ్రాయెల్‌లో సాధారణ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ ఘటన రాజకీయంగా మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు ప్రధాన ప్రత్యర్థిగా ఉన్న గాది ఐసెన్‌కోట్.. ఇలాంటి ఘటన జరిగితే రవాణా మంత్రి రాజీనామా చేయాల్సిందని, ప్రధాని ఆమెను తొలగించి స్వతంత్ర దర్యాప్తు కమిటీని ఏర్పాటు చేయాల్సిందని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా.. ఒమన్‌కు చెందిన పైలట్లు గతంలోనూ ఫ్లైదుబాయ్ విమానాల్లో టెల్‌అవీవ్‌కు వచ్చినట్లు ఇజ్రాయెల్ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. ఇజ్రాయెల్‌తో ఒమన్‌కు అధికారిక దౌత్య సంబంధాలు లేవు. అయినప్పటికీ ఆ దేశానికి చెందిన పైలట్ ఇజ్రాయెల్‌కు వెళ్లే విమానంలో కో-పైలట్‌గా ఎలా పనిచేశారన్న ప్రశ్నలు ఇప్పుడు భద్రతా వ్యవస్థపై తలెత్తుతున్నాయి.

### అసలేం జరిగింది?

గత బుధవారం దుబాయ్ నుంచి టెల్‌అవీవ్ వెళ్తున్న ఫ్లైదుబాయ్ బోయింగ్ 737 విమానంలో 29 ఏళ్ల ఒమన్ పౌరుడు, కో-పైలట్ హమామ్.. పైలట్ స్మిట్ మచ్చార్‌పై దాడి చేశాడు. అనంతరం విమానం దాదాపు 30 సెకన్లలో 14 వేల అడుగుల మేర కిందికి పడిపోయింది. పైలట్ ఎలాగోలా కాక్‌పిట్ తలుపు తెరవడంతో ప్రయాణికులు కో-పైలట్‌ను అదుపులోకి తీసుకున్నారు. విమానంలో ఉన్న మరో జంట పైలట్లు విమానాన్ని సౌదీ అరేబియాలోని టబుక్‌లో సురక్షితంగా ల్యాండ్ చేశారు. ఈ ఘటనను యూఏఈ అధికారులు ఉగ్రవాద దాడిగా పరిగణిస్తున్నారు. ఈ ఘటనతో విదేశీ విమానాల భద్రతా తనిఖీల్లో ఎవరి బాధ్యత ఎంత? అన్న ప్రశ్న ఇజ్రాయెల్‌లో రాజకీయ, భద్రతా చర్చకు కేంద్రంగా మారింది. ఎన్నికలకు కొద్ది వారాల ముందు ఈ వ్యవహారం నెతన్యాహు ప్రభుత్వానికి మరో సవాల్‌గా మారింది.

శ్రీ వార్త
జాతీయ తెలుగు దినపత్రిక
కొత్త ఆలోచన.. కొత్త వార్త



## మత్స్యకారులకు ఆయిల్ కార్డుల పంపిణీ
## లీటరు డీజిల్ పై రూ.9 సబ్సిడీ....గోపు సత్యనారాయణ



కృష్ణాజిల్లా శ్రీ వార్త న్యూస్:మచిలీపట్నం మండలం పెద్ద కానూరు గ్రామంలో కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో 50 మంది బోటు యజమానులకు ఆయిల్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వం మత్స్యకారుల



సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు. ఒక్క లీటరు డీజిల్ పై రూ.9 సబ్సిడీని అందిస్తున్నామని, మోటరైజ్డ్ బోటులకు నెలకు 300 లీటర్ల డీజిల్ ను సబ్సిడీపై అందిస్తున్నామని తెలిపారు. వేట నిషేధ సమయంలో వేటకు వెళ్లే మత్స్యకారులకు రూ.20,000 వేట నిషేధ భృతి అందిస్తున్నామని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు ప్రజలకు వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో విలేజ్ ఫిషరీస్ అసిస్టెంట్ బండి వీరస్వామి, పీత రాము, బొమ్మిడి పెద్ద ఏడుకొండలు, బోటు యజమానులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అగ్రీప్రెన్యూర్‌షిప్, ఆధునిక సాంకేతికతపై ప్రత్యేక దృష్టి
## జిల్లా సామర్థ్యాలకు అనుగుణంగా ఆర్థిక వృద్ధికి అడుగులు.

### అమరావతి ఎకనమిక్ రీజియన్‌లో కీలకపాత్ర పోషించనున్న ఎన్‌టీఆర్ జిల్లా
### అన్ని శాఖల్లో సామర్థ్యాల సద్వినియోగం అత్యంత కీలకం
### ప్రణాళిక రూపకల్పన సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



విజయవాడ శ్రీ వార్త న్యూస్:రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో అమరావతి ఎకనమిక్ రీజియన్ (ఏఈఆర్) కీలకపాత్ర పోషించనుందని.. పారిశ్రామిక రూపురేఖలు పూర్తిగా మారనున్నాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. అమరావతి ఎకనమిక్ రీజియన్‌లో ఎన్‌టీఆర్ జిల్లా చురుకైన పాత్ర పోషించగలదని ఆకాంక్షించారు.నవ్య రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దడమే కాకుండా,



దానిచుట్టూ ఉన్న జిల్లాలను అనుసంధానిస్తూ అమరావతి ఎకనామిక్ రీజియన్ పేరుతో భారీ ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందుకు సంబంధించిన ప్రణాళికల రూపకల్పనలో భాగంగా మేధోమథన చర్చలు, వర్క్‌షాప్‌లు జరుగుతున్నాయి.ఇందులో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని ఏవీఎస్ రెడ్డి హాల్‌లో ఏఈఆర్ ప్రణాళికపై జిల్లాస్థాయి సమావేశం జరిగింది. ఇందులో ఎల్‌ఈఏ అసోసియేట్స్ (ఏఈఆర్‌పీ) బృంద సభ్యులతో పాటు ప్రణాళిక, పరిశ్రమలు, ఏపీఐఐసీ, వ్యవసాయం, అనుబంధ రంగాలు తదితర శాఖల అధికారులు హాజరుకాగా ఎన్‌టీఆర్, కృష్ణా,పశ్చిమగోదావరి, ఏలూరు, గుంటూరు, ప్రకాశం, పల్నాడు, బాపట్ల, మార్కాపురం జిల్లాలతో కూడిన అమరావతి ఎకనమిక్ రీజియన్ ప్రణాళిక రూపకల్పనలో భాగంగా ఎన్‌టీఆర్ జిల్లాలో సుస్థిర ఆర్థిక వృద్ధికి ఉన్న కీలక అవకాశాలపై చర్చించారు. హైటెక్ వ్యవసాయంతో పాటు క్వాంటం కంప్యూటింగ్ వంటి ఆధునిక సాంకేతికత అనుబంధ వృద్ధికీ అవకాశముందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. జిల్లాలో సేవా రంగం ఆర్థిక రంగంలో కీలకపాత్ర పోషిస్తోందని.తొలి సవరించిన అంచనాల ప్రకారం వర్తమాన ధరల వద్ద 2024-25 జీవీఏలో వ్యవసాయ రంగం వాటా 12 శాతం,పారిశ్రామికరంగం వాటా 21 శాతం కాగా సేవా రంగం వాటా 67 శాతంగా ఉందన్నారు. జిల్లాలో నేచురల్ ఫార్మింగ్‌తో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ అభివృద్ధికీ పుష్కల అవకాశాలున్నాయన్నారు. ఇప్పటికే జిల్లాలో 40 వేల మందికి పైగా ప్రకృతి సేద్యాన్ని అనుసరిస్తున్నట్లు వివరించారు. ఏడు నియోజకవర్గాల్లోనూ ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు చురుగ్గా అడుగులు పడుతున్నాయన్నారు. ఇన్వెస్టర్స్ డెస్క్, ల్యాండ్ బ్యాంకు చొరవతో పెద్దఎత్తున పెట్టుబడులను కూడా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఐటీ, ఐటీఈఎస్ భవిష్యత్తు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతలో నైపుణ్యాల వృద్ధికి మరింత చొరవ చూపాల్సిన అవసరముందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. ప్రస్తుతం జిల్లాలో ఉన్న పరిశ్రమలు, ప్రతిపాదిత ప్రాజెక్టులు, జిల్లా దార్శనిక ప్రణాళిక, సామాజిక ఆర్థిక నివేదిక, విపత్తు నిర్వహణ ప్రణాళికపైనా చర్చించారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం, ప్రైవేటు రంగ భాగస్వామ్యం, స్థానిక వనరుల సమర్థ వినియోగం ద్వారా సుస్థిరమైన, సమగ్ర ఆర్థిక వృద్ధికి బాటలు వేయవచ్చని తద్వారా ఏఈఆర్‌లో కీలక ప్రాంతంగా జిల్లాను నిలబెట్టవచ్చని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి ఎం.మధు, సీపీవో వై.శ్రీలత, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మీకోసం అర్జీలపై సత్వరమే స్పందించాలి.

### ప్రజా సమస్యల పరిష్కార వేదిక "మీకోసం"లో అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజి



మచిలీపట్నం శ్రీ వార్త న్యూస్:ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి సూచించారు. ప్రజల నుంచి అందే అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు సకాలంలో పరిష్కరించి వారికి న్యాయం చేయాలని ఆదేశించారు.కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'మీకోసం' కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ డిఆర్ఓ కే శ్రీధర్ రెడ్డి, కె ఆర్ ఆర్ సి ఎస్డిసి పి నీలకంతేశ్వరరెడ్డి, డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావుతో కలిసి అర్జీలు స్వీకరించారు. ప్రతి అర్జీదారుడి సమస్యను ఓపికగా విన్న కలెక్టర్.. సమస్యకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి, పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆదేశాలు జారీ చేశారు.ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. అర్జీల పరిష్కారంలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు, పరిష్కార స్థితిని అర్జీదారులకు తెలియజేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పీ డిప్యూటీ సీఈవో డాక్టర్ ఆనంద్ కుమార్, ఆర్ అండ్ బి ఈఈ లోకేశ్వరావు, డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, మెప్మా పీడీ సాయిబాబు, ఎల్డిఎం సి రవీంద్రారెడ్డి, డిపిఓ ఎం ధనలక్ష్మి, సర్వే ఏడి లక్ష్మణరావు, డ్రైనేజీ శాఖ ఈఈ కిరణ్ బాబు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫణి ధూర్జటి, పంచాయతీరాజ్ ఎస్ఈ పీవీ రమణారావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సోమశేఖర్ రావు, డ్వామా పీడీ ఎన్ శివప్రసాద్ యాదవ్ హౌసింగ్ పీడీ వెంకట్రావు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ 2026--27 ధాన్యం సేకరణకు పటిష్ట ప్రణాళిక

### రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలి.
### బ్యాంకు గ్యారంటీలు, గోనె సంచులు, హమాలీలు, రవాణా వాహనాలు ముందుగానే సిద్ధం చేయాలి..జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్



మచిలీపట్నం శ్రీ వార్త న్యూస్:కృష్ణా జిల్లాలో ఖరీఫ్ 2026--27 ధాన్యం సేకరణ ప్రక్రియను పటిష్టమైన ప్రణాళికతో, అన్ని శాఖల సమన్వయంతో సజావుగా నిర్వహించి రైతుల నుంచి పూర్తి స్థాయిలో



ధాన్యాన్ని సేకరించేందుకు అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ అధికారులను ఆదేశించారు.సోమవారం మచిలీపట్నంలోని జిల్లా పరిషత్ సమావేశపు మందిరంలో జిల్లా బ్యాంకు మేనేజర్లు, రైస్ మిల్లర్లతో జాయింట్ కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైస్ మిల్లర్లు సమర్పించాల్సిన ఎలక్ట్రానిక్ బ్యాంకు గ్యారంటీలు వాటి సమర్పణలో ఎదురవుతున్న సమస్యలు, బ్యాంకు గ్యారంటీల మంజూరుకు అవసరమైన పత్రాలు, బ్యాంకు చార్జీలు తదితర అంశాలపై చర్చించారు.బ్యాంకు గ్యారంటీల మంజూరులో సమస్యలు పరిష్కరించాలిరైస్ మిల్లులు అధికంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నందున, మిల్లర్లకు చెందిన వ్యవసాయ భూములను కూడా బ్యాంకు నిబంధనల మేరకు భద్రతగా పరిగణనలోకి తీసుకుని బ్యాంకు గ్యారంటీలు మంజూరు చేసే అవకాశాలను పరిశీలించాలని రైస్ మిల్లర్లు బ్యాంకు మేనేజర్లను కోరారు.అదేవిధంగా ఇ-బిజి లకు సంబంధించి అన్ని బ్యాంకులు ఒకే విధమైన, సహేతుకమైన చార్జీలు విధించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశంపై సంబంధిత ఉన్నతాధికారులతో సమీక్షించి, నిబంధనలకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రవీందర్ తెలిపారు.కో-ఆపరేటివ్ బ్యాంకుల్లో ఇ-బిజి సదుపాయం కల్పించాలి కృష్ణా జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంకు పరిధిలో ప్రస్తుతం ఎలక్ట్రానిక్ బ్యాంకు గ్యారంటీ సదుపాయం అందుబాటులో లేదని సమావేశంలో తెలియజేశారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో వ-దీ+ం కీలకమైనందున, కో-ఆపరేటివ్ బ్యాంకు సాఫ్ట్‌వేర్‌లో ఎలక్ట్రానిక్ బ్యాంకు గ్యారంటీ సదుపాయాన్ని వీలైనంత త్వరగా ఏర్పాటు చేయాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గోనె సంచులు, హమాలీలు ముందుగానే సిద్ధం చేసుకోవాలిఖరీఫ్ ధాన్యం సేకరణ ప్రక్రియ త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో రైస్ మిల్లర్లు తమకు అవసరమైన వ-దీ+ంను ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే సమర్పించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు.ధాన్యం సేకరణ సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన గోనె సంచులను ముందుగానే సమకూర్చుకొని సిద్ధంగా ఉంచుకోవాలని, ప్రతి రైస్ మిల్లు వద్ద అవసరమైన సంఖ్యలో హమాలీలను ముందుగానే ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు.వాహనాల నిరీక్షణ సమయం తగ్గించాలిరైతులు ధాన్యాన్ని తీసుకొచ్చే వాహనాలు రైస్ మిల్లుల వద్ద ఎక్కువసేపు వేచి ఉండకుండా తగిన చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. వాహనాల రద్దీ, నిరీక్షణ సమయాన్ని తగ్గించేందుకు ముందస్తు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు.రైస్ మిల్లర్లు, ఇతర వాహన యజమానుల వద్ద అందుబాటులో ఉన్న వాహనాలను ధాన్యం సేకరణ ప్రక్రియకు అనుసంధానం చేసి, వాటి రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ధాన్యం సేకరణ ప్రారంభమయ్యే సమయానికి అవసరమైన వాహనాలు అందుబాటులో ఉండేలా ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని స్పష్టం చేశారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణఖరీఫ్ 2026--27 సీజన్‌లో రైతుల నుంచి ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా సాగేందుకు జిల్లా యంత్రాంగం, పౌరసరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ, బ్యాంకులు, రైస్ మిల్లర్లు, ఇతర సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ సూచించారు.రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ ధాన్యం సేకరణ కేంద్రాల ద్వారా సకాలంలో సేకరించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, ధాన్యం సేకరణలో జాప్యం, వాహనాల నిరీక్షణ, గోనె సంచులు, హమాలీల కొరత వంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు."రైతుల నుంచి పూర్తి స్థాయిలో ధాన్యం సేకరించడం, రైతులకు సకాలంలో సేవలు అందించడం జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యం. ఈ లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలి" అని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు.జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించేందుకు బ్యాంకు మేనేజర్లు, రైస్ మిల్లర్లు, జిల్లా అధికారులు నిరంతర సమన్వయంతో పనిచేయాలని, ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ధాన్యం సేకరణకు పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి టి. శివరామ ప్రసాద్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీమతి జి. వరలక్ష్మి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, లీడ్ బ్యాంక్ మేనేజర్ రవీందర్, వివిధ బ్యాంకుల మేనేజర్లు,కృష్ణాజిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు పిన్నమనేని వీరయ్య, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణకు ఆల్బండాజోల్ మందులు పంపిణీ




బంటుమిల్లి శ్రీవార్త న్యూస్:జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భగా సోమవారం ఎంపీడీవో అశోక్ పర్యవేక్షణతో ఎంఈఓ. పుల్లారెడ్డి సహకారంతో వైద్య అధికారి వి.కె.పవన్ కుమార్ ఆదేశానుసారం బంటుమిల్లి పి.హెచ్.సి పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్, కాలేజిలు, అంగన్వాడీ సెంటర్లతో సహా అందరు పిల్లలు, స్టూడెంట్స్ అందరకు ఆల్బండాజోల్ 400 టాబ్లెట్స్ ఇంతకు ముందు తీసికోని వారికీ ఇచ్చి నమిలించి మింగించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మల్లేశ్వరం ప్రైమరీ స్కూల్ నందు డీప్యూటీ హెచ్. ఈ.ఓ శ్రీనివాస్ పాల్గొని పిల్లలకు ఆరోగ్య విద్యను అందించారు.ఆల్బండాజోల్ టాబ్లెట్స్ సంవత్సరానికి 2 సార్లు ప్రభుత్వం ద్వారా పిల్లలకు అందిస్తున్నారని ఇవి తీసికొనటం ద్వారా వారిలో ఉన్న నులిపురుగులను పూర్తిగా నివారించి పిల్లలలో రక్త హీనతకు, శరీర బలహీనతలకు కారణ మయ్యే నులి పురుగులను నివారించవచ్చున్నారు. చేతుల పరిశుభ్రతా ప్రాధాన్యత గోర్లు కత్తిరించుకోవడం, చెప్పుల్తో వెళ్లి టాయిలెట్స్ ఉపయోగించుకోవడం వంటి మంచి అలవాట్లను తెలియజేసారు. హెల్త్ అసిస్టెంట్ అరుణ , హెచ్ఎం. జలజ స్కూల్, వైద్య సిబ్బంది పాల్గొని అందరకు టాబ్లెట్స్ అందించారు.

## 9 నెలల శిక్షణ పూర్తి చేసిన 136 మంది కానిస్టేబుళ్లకు దిశానిర్దేశం

### క్రమశిక్షణే పోలీస్ శాఖకు బలం... ఎస్పీ విద్యాసాగర్ నాయుడు



మచిలీపట్నం, శ్రీ వార్త న్యూస్:9 నెలల ప్రాథమిక పోలీస్ శిక్షణ పూర్తి చేసుకుని కృష్ణా జిల్లాకు కేటాయించబడిన 136 మంది ప్రొబేషనరీ కానిస్టేబుళ్లకు 40 మంది మహిళలు, 96 మంది పురుషులు జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు, దిశానిర్దేశం చేశారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) వి.వి. నాయుడుతో కలిసి ఆయన కానిస్టేబుళ్లతో సమావేశమయ్యారు. శిక్షణలో నేర్చుకున్న చట్టాలు, డ్రిల్, ఆయుధ వినియోగం, నేర దర్యాప్తు, శాంతిభద్రతల నిర్వహణ, సైబర్ నేరాలపై అవగాహన తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.పోలీస్ శాఖకు క్రమశిక్షణ, ప్రజల పట్ల మర్యాద, విధి నిర్వహణలో నిబద్ధతే ప్రధాన బలమని స్పష్టం చేశారు.పోలీసులు



వ్యవహరించే తీరు, మాట్లాడే విధానం ద్వారానే ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని, స్టేషన్ కు వచ్చే ప్రతి ఒక్కరితో మర్యాదగా వ్యవహరించి చట్టపరిధిలో న్యాయం చేయాలని సూచించారు.మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకుని సైబర్ నేరాల నియంత్రణపై నిరంతరం పరిజ్ఞానం పెంచుకోవాలని, సమయస్ఫూర్తి, కమ్యూనికేషన్ నైపుణ్యాలు అలవర్చుకోవాలన్నారు.యూనిఫాం కేవలం ఉద్యోగానికి గుర్తు కాదు, ప్రజల భద్రత కోసం మనపై ఉంచిన బాధ్యతకు ప్రతీక అని, విధుల్లో నిర్లక్ష్యం, క్రమశిక్షణా రాహిత్యం సహించేది లేదని, అలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మచిలీపట్నం జీజీహెచ్ నూతన సూపరింటెండెంట్ గా డా. జి. పద్మశ్రీ బాధ్యతల స్వీకరణ



మచిలీపట్నం శ్రీ వార్త న్యూస్:మచిలీపట్నం ప్రభుత్వ సర్వజన వైద్యశాల (జీజీహెచ్) నూతన సూపరింటెండెంట్ గా డా. జి. పద్మశ్రీ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు.విజయవాడ సిద్ధార్థ మెడికల్



కాలేజీ నుండి పదోన్నతిపై ఆమె మచిలీపట్నం జీజీహెచ్ సూపరింటెండెంట్ గా నియమితులైన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా జీజీహెచ్ రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ ఆర్ఎంఓ డా. జి. బాను మూర్తి, ఇతర వైద్యులు, సిబ్బంది ఆమెకు సాదరంగా స్వాగతం పలికారు.అనంతరం నూతన సూపరింటెండెంట్ డా. పద్మశ్రీ మాట్లాడుతూ సిబ్బంది సహకారంతో ఆసుపత్రి అభివృద్ధికి, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## నారాయణ ఈ-చామ్స్ లో ఘనంగా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్

### చిన్నారుల ప్రతిభకు అతిథుల ప్రశంసలు



మచిలీపట్నం శ్రీ వార్త న్యూస్:స్థానిక సిడింబి అగ్రహారంలోని నారాయణ ఒలింపియాడ్ స్కూల్ లో "మా పిల్లలు - మా వాయిస్ - మా భవిష్యత్తు" అనే నినాదంతో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను వెలికితీసే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి క్లస్టర్ ప్రిన్సిపాల్ ఎస్. శ్రీనివాస్ గౌరవ అతిథిగా,



ఈ-చామ్స్ కోఆర్డినేటర్ శ్రీమతి లియోని విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ప్రిన్సిపాల్ సి.హెచ్. సాయి సుధీర్, ఈ-చామ్స్ వైస్ ప్రిన్సిపాల్ ఎం. దివ్య వాణి, పీఈటీ విజయ్, ఏవో విశ్వనాధపల్లి రవికుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.అతిథుల ప్రసంగాలు:ఈ సందర్భంగా లియోని మాట్లాడుతూ విద్యార్థులే స్వయంగా సదస్సును నిర్వహించడం ద్వారా ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత,కొత్త ఆలోచనలు పెంపొందుతాయని, స్ ఎల్ సి లాంటి వినూత్న కార్యక్రమాలు భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని అన్నారు.క్లస్టర్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ పుస్తక జ్ఞానంతో పాటు ప్రాక్టికల్ నాలెడ్జ్ కూడా ముఖ్యమని, నారాయణ సంస్థలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నాయని తెలిపారు.ప్రిన్సిపాల్ సాయి సుధీర్ మాట్లాడుతూ చిన్న వయస్సులోనే విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో స్ ఎల్ సి విజయవంతంగా నిర్వహించడం ఆనందంగా ఉందని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారం అభినందనీయమని అన్నారు."చిన్న అడుగులు - పెద్ద కలలు" థీమ్ తో "నేర్చుకోవడం - పంచుకోవడం - కలిసి చదువుకోవడం"అనే ఉద్దేశంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు సాగిన ఈ కాన్ఫరెన్స్ లో విద్యార్థులు ఇచ్చిన ప్రతిభా ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. చివరలో వైస్ ప్రిన్సిపాల్ దివ్య వాణి వోట్ ఆఫ్ థాంక్స్ తో కార్యక్రమం ముగిసింది.

Pulisher,Owner and Editor kureti satish, printed by Teja cards and stationery ground floor 26-25-2durgi vari veedhi,opp Inox theater Gandhi nagar Vijayawada ,Andra Pradesh 520003.PRGS Nembar: APTEL/26/A4813, Editor: kureti satish,cell number:9866640784,H. No:21-651a,near Suvarna Kalyana mandapam,parasupeta machilipatnam Krishna Distric, Andra Pradesh.521001